

PEOPLES DAIRY

# పీపుల్స్ డైరీ

RNI NO: TEL/TEL/2009/28544

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం



WANTED

రిపోర్టర్స్ కావలెను

తెలుగు రాష్ట్రాల్లో పీపుల్స్‌డైరీ దినపత్రికలో పనిచేయుటకు మండలాలు, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావలెను.

తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు కలిగిన అభ్యర్థులు క్రింది నెంబర్‌లలో సంప్రదించండి.

Cell : 9493019044, 9618509859



సంపుటి : 15 సంచిక : 194 | Vol : 15 Issue : 194 | Editor : KONDAPARTHI KIRAN CELL : 9493019044 | కరీంనగర్, బుధవారం 10 డిసెంబర్ 2025 Karimnagar, Wednesday 10 December 2025 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 వెల రూ : 4-00 | Pages : 08 Price : 4-00


## సోనియాగాంధీని తెలంగాణ ఎప్పటికీ మరవదు

- ఆరు దశాబ్దాల ఆకాంక్షను కాంగ్రెస్ నెరవేర్చింది
- సోనియా పుట్టిన రోజునే తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా నిర్ణయించాం
- రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటుచేశాం
- స్వరాష్ట్ర సాకారంతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాం
- గ్లోబల్ సమ్మిట్ వేదికగా రేవంత్ కీలక వ్యాఖ్యలు



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీలోని తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికగా.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్‌గా ఆవిష్కరించారు. రాష్ట్రంలోని 33 కలెక్టరేట్లలో రూ.5.8 కోట్లతో తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 18 అడుగుల ఎత్తుతో రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సోనియా గాంధీ పుట్టిన రోజున.. (మిగతా 2లో...)

## పెట్టుబడుల వెల్లువ

- పోటీ పడుతున్న బడా కంపెనీలు
- లక్షల్లో లభించనున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలు


పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక రైజింగ్ గ్లోబల్ సమిట్ రెండో రోజు పెట్టుబడిదారుల సందడితో మరింత హుషారుగా మారింది. హైదరాబాద్ భవిష్యత్ పరిశ్రమల కేంద్రంగా మారుతున్న వేళ, దేశ.. విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ కంపెనీలు తెలంగాణలో వ్యాపార విస్తరణకు భారీ ఆసక్తి చూపాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుసగా డజన్ల కొద్దీ సమావేశాలు, చర్చలు నిర్వహిస్తూ, కొత్త ప్రాజెక్టులకు ఆహ్వానం పలికారు. ఆయన సమక్షంలో ఒక్క రోజులోనే అనేక సంస్థలు కీలక ఒప్పందాలు కుదుర్చుకోవడంతో, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు చేరాయి.

రోజంతా జరిగిన చర్చల్లో ముఖ్యంగా ఆహార ప్రాసెసింగ్, %ఖీవీజ+%, టెక్నాలజీ, ఫార్మా, బయోటెక్, డేటా సెంటర్లు, క్లీన్ ఎనర్జీ రంగాలపై కంపెనీలు విశేష ఆసక్తి కనబరిచాయి. నగరంలో జరుగుతున్న సమిట్ వాతావరణం చూస్తే, తెలంగాణ వ్యాపార పెట్టుబడుల ప్రపంచ పటంలో ముఖ్య కేంద్రంగా మారిందనే అభిప్రాయం సర్వత్రా వినిపించింది.

గోద్రేజ్ ఇండస్ట్రీస్, తెలంగాణలో డైరీ పరిశ్రమ విస్తరణకు ముందుకు రావడం ముఖ్య అంశంగా నిలిచింది. రోజుకు ఐదు లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ సామర్థ్యంతో భారీ ప్రాజెక్టుకు రూ.150 కోట్ల పెట్టుబడిని ప్రకటించింది. ప్రజలకు నాణ్యమైన పాలు , పాల ఉత్పత్తులు అందించడంతో పాటు, వందలాది ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉండటంతో ఈ ఒప్పందం (మిగతా 2లో...)



## అవినీతిలోనూ తగ్గేదేలే



- దేశంతో దినదినం పెరుగుతున్న కరప్షన్
- అవినీతి రహిత దేశాల జాబితాలో డెన్మార్క్, ఫిన్లాండ్ అగ్రస్థానం
- దిగజారిపోతున్న భారతదేశ ర్యాకింగ్
- ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదికలో కీలక విషయాలు వెల్లడి

పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : టాలీవుడ్ ప్రముఖ హీరో నటించిన ఓ సినిమాలో.. 'ఎక్కడ చూసినా లంచం, లంచం, లంచం' అనే డైలాగ్ ప్రతి ఒక్కరికీ గుర్తుండే ఉంటుంది. అలాగే దేశంలో కూడా అవినీతి రూపురేఖలు మర్రి ఊడల్లా పెరిగిపోయాయి. ఆశ చూపించకపోవతే పని కాని పరిస్థితి ఏర్పడింది. ప్రపంచవ్యాప్తం ప్రతి ఏడాది డిసెంబర్ 9న అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. అయితే గత దశాబ్ధంలో ఇండియాలో అవినీతి స్థాయి నిరంతరం పెరుగుతోందని ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదిక వెల్లడించింది. ఈ సంస్థ ప్రతి సంవత్సరం ప్రపంచ దేశాల అవినీతిపై నివేదికను విడుదల చేస్తుంది. ఈ నివేదికలో డెన్మార్క్, ఫిన్లాండ్ వంటి దేశాలు చాలా ఏళ్లుగా అవినీతి రహిత దేశాల జాబితాలో (మిగతా 2లో...)

## రవాణా శాఖ కార్యాలయాల్లో డీబీఏల పెత్తనం



- సంబంధిత ఉత్తర్వులు లేకుండానే కార్యాలయంలో విధులు
- గత కొన్నేండ్లుగా అపరేటర్లుగా పాతుకు పోయిన వైనం
- కార్యాలయాల పనుల్లో సైతం కల్పించుంటున్న సిబ్బంది
- హన్మకొండ కార్యాలయంలో నకిలీల పెత్తనం
- సంస్థ ఒప్పంద పత్రాలు లేకుండా అధికారులతో కుమ్మక్కు
- బదిలీలు లేకుండా పాతుకు పోతున్న డేటా ఆపరేటర్లు
- పెద్దల పలుకుబడి, అధికారుల సహకారంతో కార్యాలయాల్లో పాగా?
- సమాచార హక్కు చట్టం వివరణ కోరిన సామాన్యుడు
- నమ్మలేని నిజాలతో రవాణా శాఖలో డిబిఏల చిట్టా

పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్

తెలంగాణ రవాణా శాఖ కార్యాలయాల్లో కొందరు నకిలీలు సంవత్సర కాలంగా పాతుకుపోయి పెత్తనం చెలాయిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నకిలీలు ఏంటా? అని ఆశ్చర్యపోతున్నారా...? అను నిత్యం వందల సంఖ్యలో వాహన రిజిస్ట్రేషన్లు డ్రైవింగ్ లైసెన్సులు, వాహన బదిలీలు, పేరు మార్పిడి ఇతరత్రా పనుల నిమిత్తం రవాణా శాఖ కార్యాలయకు జనం వస్తూ పోతూ ఉంటారు. వాహనదారులకు ఈ పనులు పూర్తి చేయాలంటే కార్యాలయ సిబ్బంది, అధికారులకే హక్కు ఉంటుంది. అలాంటిది ఈముఖ్యమైన పనులను ఓ ప్రైవేటు సంస్థకు సంబంధించిన వ్యక్తుల చేతుల్లో పెట్టి సులువుగా పని కానిచేస్తున్న విషయం చర్చనీయాంశంగా మారింది. వరంగల్ నగరంలో కేవలం ఒకే ఒక్కసారి సంస్థ పేరు పై అపాయింట్మెంట్ లెటర్ తో వచ్చిన డిబిఏ లు ఏకంగా ఏండ్ల తరబడి రవాణా శాఖ (మిగతా 2లో...)

## రూల్స్ పేరుతో ప్రజలను వేధిస్తారా

- సత్వరమే సమస్యను నివారించండి
- ఇండిగో సంక్షోభంపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు



పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : ఇండిగో సంక్షోభంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా స్పందించారు. ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన ఘాటుగా రియాక్ట్ అయ్యారు. విమానాల రద్దుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రోజూ లక్షలమంది ఇబ్బంది పడుతున్నారని, ఇది సరికాదని అసహనాన్ని వ్యక్తం చేశారు. వ్యవస్థాగత సమస్యల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని, రూల్స్ (మిగతా 2లో...)

## రూ. 8459 కోట్లు

- రాష్ట్రంలో ఉచిత బస్సు ద్వారా మహిళలు పొందిన లబ్ది
- ఇప్పటిరకు 251 కోట్ల మంది సద్వినియోగం

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకానికి మంచి క్రేజ్ వచ్చింది. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం రావడంతో ఉపాధి పనులు, శుభకార్యాలు, పుణ్యక్షేత్రాలు సందర్శనలు, ఆస్పత్రులకు ఎక్కువగా వెళ్లగలిగారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ప్రారంభమై ఈ రోజు తో రెండేళ్లు పూర్తయింది. రెండేళ్ల క్రితం సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం కోసం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం మొదటగా ప్రారంభించిన స్కీం మహిళలకు (మిగతా 2లో...)





## హైదరాబాద్ ఎయిర్‌పోర్టు పేల్చేస్తా

- అమెరికా నుంచి బాంబు బెదిరింపు
- రూ. 9 కోట్లు డిమాండ్ చేసిన దుండగుడు
- అలర్ట్ అయిన అధికారులు
- శంషాబాద్ ఎయిర్‌పోర్టును క్షుణ్ణంగా గాలింపు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : ఇండిగో సంక్షోభం ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. గత కొద్ది రోజుల నుంచి దేశవ్యాప్తంగా విమానాలు రద్దు అవుతున్నాయి. సోమవారం ఒక్కరోజే హైదరాబాద్‌కు రావాల్సిన, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 100కు పైగా విమానాలు రద్దు అయ్యాయి. దీంతో ప్రయాణికులు అంతా (మిగతా 2లో...)

## సోనియాగాంధీని తెలంగాణ ఎప్పటికీ మరవదు

(మొదటి పేజీ తరువాయి)

డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసిన రోజని.. ఇది కలకాలం గుర్తుంటుందని పేర్కొన్నారు. 4 కోట్లమంది ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ నిర్ణయం తీసుకున్న రోజును.. తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా నిర్ణయించామని తెలిపారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్‌గా మార్చామన్నారు. సోనియా, మన్మోహన్‌ను ఎప్పటికీ తెలంగాణ ప్రజలు మరువబోరని.. సీఎం రేవంత్ తెలిపారు. 6 దశాబ్దాల ప్రజల ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఏటా డిసెంబరు 9న తెలంగాణ తల్లి ఆవిష్కరణ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏటా తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవాలతో పాటు, సోనియా గాంధీ జన్మదిన ఉత్సవాలను తెలంగాణ ప్రజలు నిర్వహించుకుంటారని.. తెలంగాణ పథకాలు, కార్యక్రమాల్లో సోనియా గాంధీ, మన్మోహన్ స్ఫూర్తి కొనసాగుతోందని.. రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అస్థిత్వానికి ప్రతీకగా, పరిపాలనకు స్ఫూర్తిదాయకంగా నిలిచే తెలంగాణ తల్లి విగ్రహాలను అన్ని జిల్లాల పరిపాలన కేంద్రాల్లో ఏర్పాటు చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో గొప్ప సందర్భమని సీఎం అన్నారు.






## పెట్టుబడులు వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

ఫుడ్ టెక్నాలజీలో నూతనతను తీసుకొచ్చే %ఖీవతీఅం ×అఒఙ్ఖు% కూడా పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. అరుదైన షుగర్ల తయారీ నుండి గ్లోబల్ ఆరోగ్య ఆహార రంగానికి అవసరమైన ప్రత్యేక న్యూట్రియంట్ల తయారీ వరకు, అత్యాధునిక %=డఆ% సెంటర్ ను తెలంగాణలోనే ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనివల్ల రాష్ట్రం ఆరోగ్య ఆహార పరిశ్రమలో కొత్త మార్కెట్లను అందుకునే అవకాశాలు మెరుగుపడనున్నాయి.

ప్రపంచ స్థాయి %ఖీవీజ+% కంపెనీలకు కాంట్రాక్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ చేసే %ఖజీూ% ఇండియా, తమ రెండో ప్లాంట్ నిర్మాణానికి ముందుకు రావడం, అలాగే ప్రసిద్ధ %ఎఱత్ఖుస్త్రవ జశీటటవవ% సంస్థ ఎగుమతుల కోసం అత్యాధునిక ఫ్రీజ్ డ్రైడ్ కాఫీ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఆహార %డ% పానీయాల పరిశ్రమలో తెలంగాణ స్థానం మరింత బలోపేతం చేసింది.

ఈ సమిట్‌లో అత్యంత చర్చనీయాంశంగా నిలిచింది డేటా సెంటర్ పెట్టుబడులు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిజిటలైజేషన్ నేపథ్యంలో, ప్రపంచ టెక్ సంస్థలు తెలంగాణను తమ డేటా స్టోరేజ్ హబ్‌గా చూడడం, భారీ పెట్టుబడులకు దారితీసింది. %జీజఖ% ఇన్‌ఫ్రా, %ఙూ+ూ% గ్రూప్, ఇన్‌ఫ్రా కీ %అజ% పార్క్స్ వంటి సంస్థలు వేర్వేరు దశల్లో వేల కోట్ల పెట్టుబడులతో హైపర్‌స్కేల్ క్యాంపస్‌లు, నెట్ జీరో డేటా సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించాయి. ఇవి రాష్ట్రానికి వేలాది ఉద్యోగాలను అందించడమే కాకుండా, తెలంగాణను ఆసియా ఖండంలో అతిపెద్ద డేటా సెంటర్ హబ్‌గా నిలపగల సామర్థ్యం కలిగి ఉన్నాయి.

ఫార్మా రంగంలో ప్రముఖమైన హెటీరో భారీ స్థాయిలో కొత్త ఫార్ములేషన్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రకటించడం, బయోటెక్ రంగానికి అధునాతన పరిశోధన, తయారీ వ్యవస్థలను అందించేందుకు భారత్ బయోటెక్ సిద్ధమవ్వడం కూడా ఈ సమిట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

సమిట్ రెండో రోజు ముగిసే సమయానికి మొత్తం పెట్టుబడులు రూ.1,04,350 కోట్లు దాటాయి. ఒక్కరోజులో వచ్చిన ఈ పెట్టుబడులు, తెలంగాణ భవిష్యత్తుపై పెట్టుబడిదారుల నమ్మకాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. పరిశ్రమలు, ఉద్యోగాలు, ఆవిష్కరణలు అన్ని కలిపి తెలంగాణను తదుపరి దశ అభివృద్ధి వైపు నడిపించనున్న సంకేతాలు ఇవే.






## రవాణా శాఖ కార్యాలయాల్లో డీబీపేల పెత్తనం

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో పాతుకుపోతున్నారని తెలిసింది. సంస్థ కేటాయించే జీతాలు లేకున్నప్పటికీ ఆర్టీఏ కార్యాలయంలో అక్రమ రాబడి తో లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు. ఆర్టీఏ కార్యాలయంలో ఏ పని కావాల్సి వచ్చినా వీరిని సంప్రదించాల్సిన పరిస్తితి నెలకొంటుంది. కంప్యూటర్ ఆపరేటర్లు లైసెన్స్ మంజూరు వాహన పత్రాలు వీరి చేతిగుండానే అనుమతించాల్సి వస్తుందని కొందరు వాహనదారులు పేర్కొంటున్నారు. ఎటువంటి ఉత్తర్వులు లేకున్నప్పటికీ అధికారులు వీరికి సహాయ సహకారాలు అందిస్తున్నట్టు కానవస్తుంది. ఇక కొందరైతే పలుకుబడి ఉన్న పెద్దలతో, అధికారులతో కార్యాలయంలో విధులు నిర్వహించే సీనియర్ సిబ్బందితో ఫైరవీలు చేయించి కార్యాలయంలో పెత్తనాలు చేయటానికి పూనుకుంటున్నారు. ప్రైవేటు సంస్థ ఇచ్చిన అపాయింట్మెంట్ లెటర్ ఎన్నేండ్లు వర్తిస్తుంది... అనంతరం సదరు సిబ్బంది బదిలీ కావటమా లేదంటే తిరిగి అదే సంస్థ నుండి ఒప్పంద పత్రం తీసుకుని సంబంధిత ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నతాధికారుల అనుమతితో విధుల్లో కేటాయించటం జరుగుతుంది కానీ వరంగల్ ఉమ్మడి జిల్లాలో అలా కాకుండా ఎవరి ఇష్టారాజ్యం వారిదే అన్నట్టు వ్యవహరిస్తున్నారనే వాదన వినిపిస్తుంది. ఇక పోతే వరంగల్, హన్మకొండ ఉమ్మడి జిల్లాలల కార్యాలయాలకు సంబంధించిన కార్యకలాపాల్లో తలదూర్చి అక్రమ సంపాదనకు ఒడిగడుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇందుకు ఆర్టీఏ కార్యాలయాల్లో విధులు నిర్వర్తించే ప్రభుత్వ అధికారుల సహాయ సహకారాలు సైతం అందిస్తున్నారని ఊహాగానాలు వెలువడుతున్నాయి

### హన్మకొండ కార్యాలయంలో నకిలీ పై చర్యలేవి

ఓ ప్రైవేటు సంస్థ నియమించినట్టు ఉత్తర్వులు లేకుండా హన్మకొండ ఆర్టీఏ కార్యాలయంలో నకిలీగా పెత్తనం చెలాయిస్తున్న ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోకుండా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. కార్యాలయంలో పని చేసే ఓ ఉద్యోగి ప్రైవేటు వ్యక్తి కి వత్తాసు పలుకుతూ బినామీ గా ప్రచారం అవుతుందని తెలిసి చర్యలు తీసుకోకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. లైసెన్సులు, ఆర్సీ కార్డులు, వాహన బదిలీలు, పేరు మార్పిడి పత్రాలు జారీ చేయటంలో వీరికి వీరే సాటిగా చెబుతున్నారు. ఇకనైన సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ప్రైవేట్ సంస్థల కాకుండా అధికారుల అనుమతులు లేకుండా వాహనదారుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



## హైదరాబాద్ ఎయిర్‌పోర్టు పేల్చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

శంషాబాద్ ఎయిర్‌పోర్టులోనే చిక్కుకుపోయారు. దీనికి తోడు తమ లగేజీలు కనిపించడం లేదంటూ ప్రయాణికులు వాపోయారు. ఈ గందరగోళ పరిస్థితిలో శంషాబాద్‌కు వస్తున్న మూడు విమానాల్లో బాంబు ఉన్నట్లు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదింపులు వచ్చాయి. మంగళవారం మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు వచ్చింది. అమెరికాకు చెందిన ఓ వ్యక్తి నుంచి ఈ బెదిరింపు మెయిల్ వచ్చినట్లు సమాచారం. ఆ దుండగుడు రూ. 9 కోట్లు డిమాండ్ చేసినట్లు తెలిసింది.

శంషాబాద్‌కు ఎయిర్‌పోర్టుకు అమెరికా నుంచి బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో అధికారులంతా అప్రమత్తమయ్యారు. డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ రంగంలోకి దిగారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టును క్షుణ్ణంగా గాలించారు. శంషాబాద్ నుంచి అమెరికా వెళ్లే విమానాల్లో సోదాలు చేశారు. కాగా, అమెరికాలోని న్యూయార్క్ నుంచి జాస్పర్ పకార్ట్ అనే వ్యక్తి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి అమెరికా వెళ్లే విమానాల్లో బాంబు ఉందని అందులో పేర్కొన్నాడు. విమానాలు టేకాఫ్ అయిన 10 నిమిషాల్లో బాంబు పేల్చేస్తా అంటూ బెదిరించాడు. బాంబు పేలకూడదంటే ఒక మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 9 కోట్లు) ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో అప్రమత్తమైన విమానాశ్రయం అధికారులు తనిఖీలు నిర్వహించారు.



## రూల్స్ పేరుతో ప్రజలను వేధిస్తారా

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టడం తప్పు, వారికి ఎటువంటి అసౌకర్యాన్ని కలిగించకూడదని హితబోధ చేశారు. నియమాలు, చట్టాలు మంచివే అయినప్పటికీ, వ్యవస్థను సరిదిద్దే క్రమంలో ప్రజలను వేధించకూడదని ప్రధాని మోదీ అన్నారు. ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగోలో సంక్షోభం ఎనిమిదో రోజుకు చేరుకున్న సమయంలో ప్రధాని రియాక్ట్ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

బీజేపీ, ఎన్డీఏ కూటమిలోని అన్ని పార్టీల పార్లమెంట్ సభ్యులతో సమావేశం అయ్యారు ప్రధాని మోదీ. పార్లమెంట్ లైబ్రరీ భవనంలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో ఈ భేటీ ఏర్పాటైంది. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల పార్లమెంట్ సభ్యులందరూ దీనికి హాజరయ్యారు. శీతాకలా సమావేశాల్లో చర్చించాల్సిన బిల్లులు, వ్యవహరించాల్సిన విధానంపై వారికి దిశానిర్దేశం చేయడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది బీజేపీ. ప్రధాని మోదీ సహా కేంద్రమంత్రులు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండిగో సంక్షోభం గురించి మోదీ ప్రస్తావించారు. చట్టాలు, నిబంధనలు, నియమాలు మంచివే అయినప్పటికీ.. వాటి వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదు, అసౌకర్యానికి గురి కాకూడదని అన్నారు. ప్రజల కోసమే వాటిని రూపొందించుకుంటోన్నామనే విషయాన్ని విస్మరించకూడదని చెప్పారు. వారి రోజువారీ జీవితాన్ని సులభతరం చేసేలా, వ్యవస్థల్లోని లోపాలు సరిదిద్దేలా, సంస్థాగతమైన సమస్యలను పరిష్కరించేలా రూల్స్ ఉండాలే తప్ప ప్రజలను వేధించేలా ఉండకూడదని అన్నారు. ఇది సరికాదని స్పష్టం చేశారు.



రోజూ వేలాది మంది ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోవడానికి కారణమైన ఇండిగో సంక్షోభంపై ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. సత్వరమే దీన్ని నివారించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోదీ చెప్పిన ఈ వివరాన్నింటినీ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు విలేకరులకు వెల్లడించారు. ఇండిగోపై జరిమానా విధించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తున్నట్లు సమాచారం.



## అవినీతిలోనూ తగ్గేదేలే

(మొదటి పేజీ తరువాయి)

అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. ఇండియా ర్యాంకింగ్ క్రమంగా పడిపోతూ వస్తోంది.

ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ 2024 నివేదిక ప్రకారం.. ప్రపంచంలోని 180 దేశాలలో అవినీతి విషయంలో భారతదేశం 96వ స్థానంలో ఉంది. గత ఐదేళ్లలో 2021, 2022లలో 85వ స్థానంలో ఉన్న భారత్... 2023లో 93కి, 2024లో మరింత దిగజారి 96వ స్థానానికి చేరుకుంది. ఇది దేశంలో అవినీతి స్థాయి పెరిగిందనడానికి నిదర్శనం. 2015 -76వ ర్యాంకు, 2018 -78వ ర్యాంకు, 2020 -86వ ర్యాంకు, 2023-93వ ర్యాంకు, 2024-96వ ర్యాంకు

### పాకిస్తాన్ పరిస్థితి మరింత దారుణం

ఇండియా పొరుగు దేశమైన పాకిస్తాన్‌లో కూడా గత పదేళ్లలో అవినీతి స్థాయి పెరిగింది. 2015లో 117వ స్థానంలో ఉన్న పాకిస్తాన్... 2021లో 140వ స్థానానికి పడిపోయింది. 2024లో 135వ స్థానంలో ఉన్నప్పటికీ, గత పదేళ్లలో ఇక్కడ అవినీతి స్థాయి పెరిగిందని నివేదిక స్పష్టం చేసింది. 2015 -117వ ర్యాంకు, 2021 -140వ ర్యాంకు, 2024 -135వ ర్యాంకు

### అవినీతిపై చైనా నియంత్రణ

భారత్, పాకిస్తాన్‌లకు విరుద్ధంగా ఈ నివేదికలో చైనా ర్యాంకింగ్స్‌లో గణనీయమైన మెరుగుదల కనిపించింది. 2015లో 83వ స్థానంలో ఉన్న చైనా... 2024 నాటికి 76వ స్థానానికి చేరుకుంది. ఈ మధ్యకాలంలో కొన్ని హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, మొత్తం మీద చైనా అవినీతిపై గణనీయమైన నియంత్రణ సాధించిందని నివేదిక పేర్కొంది. ౹2015 -83వ ర్యాంకు ౹2021 -66వ ర్యాంకు ౹2024 -76వ ర్యాంకు

గత పదేళ్లలో భారత్, పాకిస్తాన్‌లలో అవినీతి పెరగగా, చైనా మాత్రం దానిపై ప్రభావవంతంగా నియంత్రణ సాధించింది.

## రూ.8459 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)




ఉచిత బస్సు ప్రయాణం. ఈ పథకం ప్రారంభించి మంగళవారంతో రెండు ఏళ్ళు పూర్తయింది. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 251 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేసి.. 8459 కోట్ల విలువైన ప్రయాణాన్ని ఉచితంగా పొందగలిగారు. ఉచిత బస్సు ద్వారా కుటుంబాల మధ్య బంధుత్వాలు పెరగడంతో పాటు ఇతర అవసరాలకు మహిళలు ఆడపిల్లలు ఖర్చు లేకుండా ప్రయాణం చేయగలరని ప్రభుత్వం భావిస్తుంది.

మహాలక్ష్మి పథకం ఆర్టిసి లో మహిళలకు రుస్తు ప్రయాణం ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళలకు, ఆర్టీసీ సిబ్బందికి, తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు బస్సులలో ప్రయాణం చేయడమే కాదు మహిళలను బస్సులకు యజమానులుగా చేసిన ప్రభుత్వంగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు.

## జన్మదినం రోజే సోనియా గాంధీకి కోర్టు నోటీసులు..

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి సంబంధించి కీలకమైన లీగల్ పరిణామం చోటుచేసుకుంది. ఆమెకు భారత పౌరసత్వం రాకముందే ఓటరు జాబితాలో ఆమె పేరును చేర్చారన్న ఆరోపణలపై దాఖలైన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై.. రౌజ్ అవెన్యూలోని సెషన్స్ కోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈక్రమంలోనే సోనియా గాంధీతో పాటు ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది.

పిటిషనర్ వికాస్ త్రిపాఠి తరపు న్యాయవాది వాదిస్తూ.. 1980లో న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గపు ఓటరు జాబితాలో సోనియా గాంధీ పేరును అక్రమంగా చేర్చారని ఆరోపించారు. ఆ తర్వాత దాన్ని తొలగించి మళ్లీ 1983లో ఆమె పేరును తిరిగి చేర్చారన్నారు. అయితే ఈ రెండు సంఘటనలు కూడా పౌరసత్వం రాకముందే జరిగాయని వాదించారు. ఈ మొత్తం వ్యవహారంపై వివరణ ఇవ్వాలని కోరుతూ ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే సోనియా గాంధీకి, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేశారు. ఈ కేసుపై తదుపరి విచారణ వచ్చే ఏడాది జనవరి 6న జరగనుంది.



వాస్తవానికి ఇదే అంశంపై క్రిమినల్ కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని కోరుతూ త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌ను అదనపు ముఖ్య జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వైభవ్ చౌరాసియా సెప్టెంబర్ 11వ తేదీన తిరస్కరించారు. మోసం, ఫోర్జరీ నేరాలకు అవసరమైన ప్రాథమిక అంశాలు పిటిషన్‌లో లేవని.. కేవలం రుజువు లేని ఓటరు జాబితా ఫోటో కాపీలపై ఆధారపడడం చట్టబద్ధమైన ఆరోపణలకు సరిపోదని మెజిస్ట్రేట్ కోర్టు పేర్కొంది. కేవలం పౌర వివాదాన్ని క్రిమినల్ ముసుగులో చూపించడం ద్వారా చట్టాన్ని దుర్వినియోగం చేయడానికి ప్రయత్నించడం తప్ప మరొకటి కాదని మెజిస్ట్రేట్ కోర్టు అభిప్రాయపడింది.

అలాగే పౌరసత్వం, ఎన్నికల జాబితా అర్హతకు సంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకునే అధికారం కోర్టుకు లేదని.. అది కేంద్రం, భారత ఎన్నికల సంఘం పరిధిలోనిదని స్పష్టం చేసింది. మెజిస్ట్రేట్ కోర్టు ఆదేశాన్ని సవాల్ చేస్తూ.. పిటిషనర్ త్రిపాఠి సెషన్స్ కోర్టును ఆశ్రయించగా తాజాగా సెషన్స్ కోర్టు ఈ నోటీసులు జారీ చేసింది.

# ప్రజాస్వామ్యం నిలబెట్టే శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు





- ఓటు కేవలం హక్కు మాత్రమే కాదు.. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి
- 18 సం.నిండిన ప్రతి ఒక్కర రు ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఎలాంటి ప్రలోభలకు లోను కాకుండా స్వేచ్ఛా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా వ్యాప్తంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి
- ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే సహించేది లేదు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 09 పీపుల్స్ డైరీ :-**ఎన్నికల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో నిఘా కట్టుదిట్టం చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సదాశివపేట, కొండాపూర్ మండల పరిదిలో గల పలు సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి, ప్రచారం, గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదరగొట్టాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామలపై నిఘా ఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించా రు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టగలిగే శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ స్వేచ్ఛా ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్యానికి బాటలు వేయాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్శనలో ఎస్పీ వెంట సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, కొండాపూర్-ఎంఆర్ఓ, ఇన్స్పెక్టర్స్ వెంకటేశ్, సుమన్ కుమార్ ఎస్ఐ సోమేశ్వరి తదితరులు ఉన్నారు.

## చలో కాకతీయ యూనివర్సిటీ హన్మకొండ



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) డిసెంబర్ 9:**ఈ నెల డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయమానవహక్కల దినోత్సవంపురస్కరించుకొని,ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి మానవుడికి సహజంగా లభించే మానవ హక్కుల పట్ల అవగాహన పెంచడానికి హన్మకొండ కాకతీయ యూనివర్సిటీలో, తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ , రెండు తెలుగు రాష్ట్రాల నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సర్వసభ్య సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా, కె.పట్టాభి రామారావు, ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి, శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ పోలీస్ కమిషనర్ వరంగల్ ,శ్రీ చంద్ర కుమార్, న్యాయమూర్తి ఏ.పీ హైకోర్టు, డాక్టర్ మాడభుషి శ్రీధర్ సమాచార హక్కు చట్టం మాజీ జాతీయ కమిషనర్ , శ్రీమతి పసునూరి అమరవేణి, ప్రిన్సిపల్ యూనివర్సిటీ కాలేజ్ ,సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి పొలిటికల్అనాలిస్టు వి. ప్రకాష్ ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో వ్యవస్థాపకుడు. జాతీయ చైర్మన్ ఐలేని శ్రీనివాస్ రావు, ఈ కార్యక్రమంలోపాల్గొంటారు, సభను విజయవంతం చేయడానికి సిద్ధిపేటజిల్లా అధ్యక్షులు పెండోట భూశంకరచారి, ఉపాధ్యక్షులు పోలోజు రవీందర్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ కట్కోజ్వాల భూశంకర్, కోఆర్డినేటర్ వరయోగుల వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వైజర్ ఇల్లెందుల తిరుపతి,కన్వీనర్ సొల్లేటి ఆంజనేయులు, సోషల్ మీడియాకన్వీనర్ జాల శ్రీనివాస్, హుస్నాబాద్ నియోజకవర్గం ఎదులాపురం నవీన్, ప్రధాన కార్యదర్శి తగరం లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బొమ్మగాని హరిబాబు, కోఆర్డినేటర్ గడిపి సంపత్, పట్టణ, మహిళ అధ్యక్షురాలు కోడూరి శ్రీదేవి, పట్టణ ఉపాధ్యక్షులు ఆషాడం శ్రీనివాస్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ సంగ ఆంజనేయులు, కోహెడమండల అధ్యక్షులు ఆర్ కిషోర్, కన్వీనర్ చొప్పరి సంపత్,అక్కన్నపెల్లి మహేష్, వివిధ జిల్లాల, మండల నుండి పదాధికారులు, ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో సభ్యులు , కాకతీయ యూనివర్సిటీలో జరగబోయే కార్యక్రమంలో తదితరులు పాల్గొంటారాని ఈరోజు హుస్నాబాద్ లో జరిగిన సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెండోట. భూ శంకరాచారి తెలిపారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య.



**రాయపర్తి, డిసెంబర్ 9 (పీపుల్ డైరీ) :**స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కొత్తూరు గ్రామ స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య అన్నారు.మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్యా మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి ద్యేయంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు.ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు.గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలైన త్రాగు నీరు సీసీ రోడ్లు,సైడ్ కాలువలు వంటి ప్రధాన సమస్యలను తీర్చుతానని అన్నారు.ప్రజలు తన గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ యువత డిమాండ్లను నెరవేరుస్తానని,వారి నమ్మకం కోసం బాండ్ రూపంలో రాసిస్తానని అన్నారు.

## వంగరామయ్యపల్లి గ్రామ సర్పంచ్‌గా భూక్య రాజేశ్వరి తిరుపతి నాయక్

- సర్పంచ్ తో సహా 8 వార్డులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులు
- గ్రామస్తుల సహకారంతో గ్రామ అభివృద్ధికి సహకరిస్తా
- ఏకగ్రీవ సర్పంచ్ భూక్య రాజేశ్వరి తిరుపతి నాయక్



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) డిసెంబర్ 9 :**హుస్నాబాద్ మండలంలోని వంగరామయ్యపల్లి గ్రామ సర్పంచ్ ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామస్తులు గ్రామపంచాయతీ ఆవరణలో సమావేశమై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్య రాజేశ్వరి తిరుపతి నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రత్యర్థి అభ్యర్థి మౌనిక రమేష్ నాయక్ తన నామినేషన్ ను ఉపసంహరించుకోవడంతో రాజేశ్వరి ఎన్నిక ఏకగ్రీవంగా మారింది. గ్రామస్తులంతా కూర్చొని వార్డులను కూడా ఏకగ్రీవం చేసుకున్నారు. ఒకటో వార్డ్ నుంచి లావుడ్య జ్యోతి, రెండవ వార్డు బందేల శరత్, మూడవ వార్డు యశోద, నాలుగో వార్డు బోడ రమేష్ , ఐదవ వార్డు లావుడ్యరవీందర్, ఆరో వార్డు దుండగుల రాజు, ఏడవ వార్డు లావుడ్య రమ, ఎనిమిదవ వార్డు సాంకూరి సంగీతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెల హరీష్, అనుమాండ్ల శ్రీకాంత్ రెడ్డి, మండలం బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్రామిరెడ్డి, ఎడబోయిన తిరుపతిరెడ్డి, బోడ శ్రీనివాస్, బోడ మోహన్ నాయక్, గ్యామా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఎలక్షన్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ పరిశీలన



**భీమదేవరపల్లి డిసెంబర్ 9 పీపుల్స్ డైరీ :** భీమదేవరపల్లి మండలం మొదటి విడత ఎన్నికల్లో డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ను ఏసిపి ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు.మంగళవారం రోజున మండల కేంద్రంలోని డిస్ట్రిబ్యూషన్ పాయింట్ పరిశీలించిన అనంతరం ఎసిపి మాట్లాడుతూ గ్రామపంచాయతీ మొదటి విడత సాధారణ ఎన్నికల భాగంగా డిసిపి,ఏసిపి,ఇద్దరు ఇన్స్పెక్టర్స్,11 మంది ఎస్ఐలు తోపాటు140 మంది పోలీస్ సిబ్బందివిధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, సీఐ పులి రమేష్ గౌడ్, ఎస్సై ఎం రాజు తదితరులు పాల్గొన్నారు

## వీణవంకలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**వీణవంక డిసెంబర్ 09( పీపుల్స్ డైరీ):** మండలకేంద్రంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,లు మాట్లాడుతూ. ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి, విద్యార్థుల ఆత్మబలిదానాన్ని చూసి చలించిపోయినటువంటి తెలంగాణ తల్లి సోనియా గాంధీ. కెసిఆర్ లాంటి నాయకుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాలేదు దొంగ దీక్షలు చేస్తూ ప్రజలను టిఆర్ఎస్ పార్టీని తప్పుదోవ పట్టించి విద్యార్థుల ఆత్మహత్యలకు కెసిఆర్ కారణము ఎలాంటి రాజకీయ లాభాపేక్ష లేకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఆనాటి యుపిఎ ప్రభుత్వ చైర్ పర్సన్ సోనియా గాంధికి తెలంగాణ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు మార్కెట్ డైరెక్టర్ లు మాదాసు సునీల్, ఎండీ రషీద్,మాజీ సర్పంచ్ లు మ్యాక వీరయ్య, చిన్నాల ఐలయ్య, నాయకులు ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, అడిగొప్పుల సంపత్ గ్రామ అధ్యక్షులు ఒరేం శ్రీనివాస్, బండారి లక్ష్మణ్ కట్కూరి ఉపేందర్ రెడ్డి,గాజుల శ్రీనివాస్, మోటం శ్రీనివాస్, ఎండీ రజాక్ అవాల రామకృష్ణ, ఒరేం అఖిల్ తదితరులు పాలుగోన్నారు

# పేపర్ బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు జరగాలి: లోక్‌సభలో మిథున్‌రెడ్డి



**ఢిల్లీ,హైదరాబాద్,పీపుల్స్ డైరీ::** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను విపక్షాలు వ్యతిరేకిస్తుండడంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో నేడు ఈ అంశంపై చర్చ జరిగింది. అందరికీ సౌకర్యంగా ఉంటే.. ఎస్ఐఆర్ తో మాకు ఎలాంటి ఇబ్బంది లేదని వైఎస్సార్‌సీపీ తరఫున ఎంపీ మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే.. ఈ చర్చలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై మాట్లాడారు. అందరికీ సౌకర్యంగా ఉంటే.. ఎస్ఐఆర్‌తో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలి. వెబ్ కాస్టింగ్ ఫుటేజీ అన్ని రాజకీయ పార్టీలకు అందుబాటులో తీసుకురావాలి. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలనేదే మా అభిమతం.... ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో సాయంత్రం 6గం. తర్వాత అకస్మాత్తుగా ఓటింగ్ శాతం పెరిగింది. ఆ తర్వాతే సుమారు 51 లక్షల ఓట్లు రికార్డయ్యాయి. మేం ఇచ్చిన ఫిర్యాదుల పైన ఈసీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. విజయనగరం పార్లమెంటులో కౌంటింగ్ సమయంలో 99 శాతం, పోలింగ్ సమయంలో 60 శాతం చార్జింగ్ ఉంది. ఈవీఎంలో చార్జింగ్ ఎలా పెరిగిందని అడిగితే సమాధానం లేదు. వీవీ ప్యాట్ స్లిప్పులు అడిగితే అప్పటికే తగలబెట్టామని చెప్పారు. వెరిఫికేషన్ కోసం ఈవీఎంలు అడిగితే వేరే వాటిని ఇచ్చారు.... ఈసీ అధికారుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఫిర్యాదులు చేసిన ఉపయోగం ఉండడం లేదు. హిందూపురం పార్లమెంట్ ఎన్నికల్లో ఒక బూత్ లో మా పార్టీకికు 472 ఓట్లు వస్తే.. అక్కడే అసెంబ్లీ ఎన్నికలలో మాత్రం ఒక్క ఓటు మాత్రమే వచ్చింది. ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని ఎలన్ మస్క్ సహా అనేక మంది నిపుణులు అంటున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం పేపర్ బ్యాలెట్ తో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అందుకే పేపర్ బ్యాలెట్ సిస్టంలో ఎన్నికలు నిర్వహించాలి. పేపర్ బ్యాలెట్ తో ఎన్నికలు నిర్వహిస్తే అనుమానాలన్నీ తొలగిపోతాయి" అని మిథున్‌రెడ్డి అన్నారు.

# ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించు కోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య
- అన్ని మండల కేంద్రాల్లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు




**సంగారెడ్డి,డిసెంబర్ 09 పీపుల్స్ డైరీ :-** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు గాను ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు.మొదటి దశ ఎన్నికలు నిర్వహించనున్న గుమ్మడిదల, హత్నూర ,కంది, కొండాపూర్, పటాన్చెరు, సదాశివపేట, సంగారెడ్డి మండలాలల్లో ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులందరూ ఈ నెల 9 వ తేదీ లోపు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుని ఓటు వేయాలని కోరారు.అదే విధంగా రెండవ దశలో ఎన్నికలు జరగనున్న అందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్పల్లి, జహీరాబాద్ మండలాల్లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు డిసెంబర్ 10 నుండి 12 వ తేదీలోపు సంబంధిత మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.మూడవ దశ ఎన్నికలు జరగనున్న కల్హేర్, కంగిటి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో డిసెంబర్ 13 నుండి 15వ తేదీ లోపు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆయా ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో నిర్ణీత తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
బుధవారం,10 డిసెంబర్ 2025
సంపుటి : 15, సంచిక : 194


## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య.



**రాయపర్తి, డిసెంబర్ 9 (పీపుల్ డైరీ) :**స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కొత్తూరు గ్రామ స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య అన్నారు.మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్యా మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి ద్యేయంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు.ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు.గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలైన త్రాగు నీరు సీసీ రోడ్లు,సైడ్ కాలువలు వంటి ప్రధాన సమస్యలను తీర్చుతానని అన్నారు.ప్రజలు తన గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ యువత డిమాండ్లను నెరవేరుస్తానని,వారి నమ్మకం కోసం బాండ్ రూపంలో రాసిస్తానని అన్నారు.

## మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ గా కలకొండ సరోజన ఏకగ్రీవం

### ఐదు వార్డులు కూడా ఏకగ్రీవం



**వీణవంక డిసెంబర్ 09( పీపుల్స్ డైరీ):** మండలంలోని మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ గా కలకొండ సరోజన మధుకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు హుజురాబాద్ డివిజన్ లోనే ఏకైక ఏకగ్రీవ గ్రామ పంచాయతీ గా మల్లన్నపల్లి నిలిచింది. సర్పంచ్ తో పాటు ఐదు వార్డులు ఏకగ్రీవం కావడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కొత్తగా గ్రామ పంచాయతి ఏర్పడగా రెండో సర్పంచ్ గా సరోజన ఏక గ్రీవం కావడం విశేషం. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ.ప్రజల సహకారం తో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మా ఊరి ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సహకారం తో గ్రామ అభివృద్ధి కి తొడ్పాతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎలక్షన్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ పరిశీలన



**భీమదేవరపల్లి డిసెంబర్ 9 పీపుల్స్ డైరీ :** భీమదేవరపల్లి మండలం మొదటి విడత ఎన్నికల్లో డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ను ఏసిపి ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు.మంగళవారం రోజున మండల కేంద్రంలోని డిస్ట్రిబ్యూషన్ పాయింట్ పరిశీలించిన అనంతరం ఎసిపి మాట్లాడుతూ గ్రామపంచాయతీ మొదటి విడత సాధారణ ఎన్నికల భాగంగా డిసిపి,ఏసిపి,ఇద్దరు ఇన్స్పెక్టర్స్,11 మంది ఎస్ఐలు తోపాటు140 మంది పోలీస్ సిబ్బందివిధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, సీఐ పులి రమేష్ గౌడ్, ఎస్సై ఎం రాజు తదితరులు పాల్గొన్నారు

# కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట నందు అగ్రి-క్లినిక్ అగ్రి-బిజినెస్ సెంటర్ పథకం పైన శిక్షణా నైపుణ్య కార్యక్రమం






**జమ్మికుంట. డిసెంబర్ 9 పీపుల్స్ డైరీ.**నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డ్) అధ్వర్యం లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ గ్రాడ్యుయేట్లు, డిప్లొమా హోల్డర్లు మరియు వ్యవసాయ సంబంధిత కోర్సులు చేసిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని, అదేవిధంగా ప్రైవేట్ అగ్రి-క్లినిక్‌లు మరియు అగ్రి-బిజినెస్ సెంటర్‌ల ద్వారా రైతులకు వ్యవసాయంలో మెరుగైన సలహాలు మరియు సేవలను అందించడం, తద్వారా వ్యవసాయ ఉత్పాదకత మరియు రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా వ్యవసాయంలో కొత్త సాంకేతిక పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని వివరించారు.అలాగే నాబార్డ్ డి.డి.యం శ్రీ జై ప్రకాష్ మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్), హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన నోడల్ శిక్షణ సంస్థల ద్వారా 45 రోజుల ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వబడుతుందని, శిక్షణ పొందిన అభ్యర్థులు తమ వ్యాపార యూనిట్లను స్థాపించడానికి బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చునీ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) ద్వారా సబ్సిడీ అందించబడుతుందని, ప్రాజెక్ట్ వ్యయంలో 44% సబ్సిడీ మహిళలకు, SC/ST అభ్యర్థులకు మరియు ఈశాన్య, కొండ ప్రాంతాల వారికి లభిస్తుంది.తరులకు 36% సబ్సిడీ లభిస్తుంది.ఒక వ్యక్తి ప్రాజెక్ట్‌కు గరిష్టంగా ?20 లక్షలు, ఐదుగురు సభ్యుల గ్రూప్ ప్రాజెక్ట్‌కు ?100 లక్షల వరకు ప్రాజెక్ట్ వ్యయం ఉందని తెలిపారు.కేవికె ప్రధాన కార్యదర్శి శ్రీ విజయ్ గోపాల్ రెడ్డి మరియు ప్రధాన శాస్త్రవేత్త శ్రీ డా ఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ యువత ఇటువంటి అవకాశాలను ఉపయోగించుకోవాలని భవిష్యత్తు లో మంచి ఉపాధి అవకాశాలను పొందాలని తెలిపారు. కేవీకే వ్యవసాయ విస్తరణ విభాగ శాస్త్రవేత్త డా ఎల్ మహేష్ మాట్లాడుతూ కేవీకే నోడల్ శిక్షణా కేంద్రం గా 2017 నుండి ఇప్పటి వరకు 5 బ్యాచ్ లో 101 మందికి శిక్షణ ఇచ్చినట్లు వివరించారు.చివరగా ఈ శిక్షణ తో ఉపాధి పొందిన వారు తమ యొక్క అనుభవాలను తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్, నాబార్డ్ బ్యాంక్ అధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## రాళ్లు కటింగ్ చేసే బ్లేడ్ తగిలి యువకుడికి తీవ్ర గాయాలు నర్సంపల్లి





- ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది ఈ ,ఎం ,టి చిత్రం రవి
- స్థానికుల సమాచారం తో సకాలంలో సంఘటన స్థలానికి చేరుకున్న కీసర 108 సిబ్బంది
- అంబులెన్స్ లోనే అత్యవసర ట్రీట్మెంట్

**మేడ్చల్ కీసర డిసెంబర్ 09 (పీపుల్స్ డైరీ)మేడ్చల్ జిల్లా:** కీసర మండలంలోని నర్సంపల్లి గ్రామానికీ చెందిన షేక్ మౌలానా. 26 సం అనే యువకుడు రాళ్ళు కొడుతూ జీవనం సాగిస్తున్నాడు, రోజు లాగే ఈ రోజు కూడా మిషన్ తో నర్సంపల్లి గ్రామంలో రాళ్ళు కటింగ్ చేసే సమయంలో రంపపు బ్లేడ్ ఊడి వేగంగా తిరుగుతూ వచ్చి తల ముందు భాగంలో బలంగా గుచ్చుకోవడంతో తీవ్ర రక్త స్రావం జరిగింది, రంపపు బ్లేడ్ తల ముందు భాగంలో అలాగే ఉండి రక్త స్రావం ఎక్కువగ జరుగు తుంది ఈ సమయంలో బ్లేడ్ బయటకి తీస్తే ప్రమాదం అని గ్రహించిన 108 సిబ్బంది ఈ. ఏం. టి చిత్రం రవి (ఈ. ఆర్. సీ. పి) డాక్టర్ సహాయంతో అంబులెన్స్ లోనే అత్యవసర ట్రీ ట్మెంట్ చేస్తూ గ్లూకోస్ ద్రవాలు ఎక్కిస్తూ బ్లీడింగ్ కాకుండా స్టైరైల్ ప్యాడ్స్ కట్టి , ఆక్సిజన్ సరఫరా చేస్తూ శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది లేకుండా అంబులెన్స్‌లో చికిత్స అందించడ ంతో ప్రాణం ప్రాయం తప్పింది అని గాంధి దవాఖాన వైద్యులు తెలిపారు మౌలానా కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృత్షతలు తెలిపారు.

## తోటపల్లి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బంక లక్ష్మీ చందు



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) డిసెంబర్ 9** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బంక లక్ష్మీ చందు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బంక లక్ష్మి భర్త హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయ సహకారాలతో ఇప్పటివరకు తోటపల్లి గ్రామానికి అభివృద్ధి చేసిన పనులు 125 ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయ్యాయని, గ్రామ ప్రజల కోసం 4 కోట్ల 52 లక్షల నిధులతో తోటపల్లి నుండి గుడిబండ (పుసవేర్ల పల్లె) వరకు తారు రోడ్డు, తోటపల్లి కి ఏటీసీ సెంటర్ రూ.45 కోట్ల 15 లక్షలు, ప్రతి వీధిలో రూ. 30 లక్షలతో సిసి రోడ్లు, గ్రామ యువత కోసం రూ.5 లక్షల తో ఓపెన్ జిమ్,అంగన్వాడీలో టాయిలెట్ గది,మురుగు లేని గ్రామంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, గ్రామంలోని చౌరస్తా వద్ద వద్ద ఎల్ఈడి లైట్లు,నీటి సమస్య ఉండకూడదని 8 నీటి నల్లాలు ఏర్పాటు చేశారు. అనంతరం సర్పంచ్ గా ఎన్నికైన బంకర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి రూపాయిని పేదలకు చేరేలా చూస్తానని,పెన్షన్లు, రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ వచ్చేలా కృషి చేస్తానని, ఎలాంటి పక్షపాతం ఉండదని, ఊరి బడిని బాగు చేస్తానని,యువతకు ఉపాధి అవకాశాలు, క్రీడల్లో ప్రోత్సాహం అందిస్తానని, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయ సహకారాలతో తోటపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, నా మీద నమ్మకముతో ఏకగ్రీవం చేసినందుకు తోటపల్లి గ్రామ ప్రజలకు, నాకు సహకరించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు .

# మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు

- జి వేణు గౌడ్
- జర్నలిస్టు సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తా
- అనుక్షణం అందుబాటులో ఉంటా



**మేడ్చల్ కీసర డిసెంబర్ 09 (పీపుల్స్ డైరీ)** :మేడ్చల్ జిల్లా: జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానని మేడ్చల్ జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు వేణు గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ అంబేద్కర్ భవన్లో మేడ్చల్ జిల్లా ఈడబ్ల్యూజేఎఫ్ మూడో వ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మేడ్చల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా జి వేణు గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా జి వేణు గౌడ్ మాట్లాడుతూ అనుక్షణం ప్రజలకు జర్నలిస్టులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. త్వరలో ఎల్బీనగర్ జోనల్ కమిటీ ఘట్కేసర్ పోచారం కమిటీలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టుల అభివృద్ధి కోసం నిరంతరం అందుబాటులో ఉండి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ అధ్యక్షులు జి వేణు గౌడ్, కార్తీక్, తాల్క రాములు, భాగ్య, స్వప్న , జహీరుద్దీన్, బొడ్డు నర్సింగరావు, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..




## నాగారంలో స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

- ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన డివైన్ గ్రేస్ స్కూల్ బస్సు
- బస్సులో ఉన్న ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలు
- పోలీస్ స్టేషన్లో బస్ డ్రైవర్ కి పిడ్స్ రావడంతో,
- స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్.






**మేడ్చల్ కీసర డిసెంబర్ 09 (పీపుల్స్ డైరీ)** మేడ్చల్ జిల్లా : నాగారంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన డివైన్ గ్రేస్ స్కూల్ బస్.ప్రమాదం సమయంలో స్కూల్ బస్ లో ఇద్దరు విద్యార్థులు. విద్యార్థులకు స్వల్ప గాయాలు కావడంతో హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న కీసర పోలీసులు.గతంలో కూడా ఇదే డివైన్ గ్రెస్ స్కూల్ బస్ కి ప్రమాదం. గతంలో కుందన్ పల్లీ వద్ద ఉదయం స్కూల్ పిల్లలతో వస్తున్న బస్సు డ్రైవర్ కరెంట్ పోల్ ను డికొట్టాడు.ఈరోజు కూడా బస్సు డ్రైవర్ ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికి నుండి పారిపోయాడని స్థానికులు అన్నారు.పోలీస్ స్టేషన్లో బస్ డ్రైవర్ కి పిడ్స్ రావడంతో,స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్. డ్రైవర్ కి పిడ్స్ ఉందని స్కూల్ యాజమాన్యానికి ముందే తెలుసా ? పిడుసు ఉందని తెలిసిన మళ్ళీ అదే డ్రైవర్ నీ విధుల్లో పెట్టుకుని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నార ? వీటన్నిటి పై అధికారులు పూర్తిగా ఎంక్వైరీ చేయాలని కోరుతున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.కొంతమంది నిర్లక్ష్యంతో విద్యార్థుల బంగారు భవిష్యత్ పై ఆందోళన కలుగుతుందని,తక్షణమే విద్యాశాఖ ప్రవేట్ పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని పలువురు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న స్కూల్ బస్సులకు ఫిట్నెస్ ను చెక్ చేయాలని కోరారు.బస్ కండిషన్,డ్రైవర్ యొక్క అర్హతలు చూడాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.స్కూల్ యాజమాన్యం బాధ్యతగా ప్రవేట్ విద్యా వ్యవస్థలో నడుపుతున్న బస్‌లను ఎప్పటికప్పుడు సరి చూడాలని, ఉదయం డ్రైవర్ రాగానే అతని ఆరోగ్య పరిస్థితి,డ్రంక్ డ్రైవ్ టెస్ట్ చేశాక విధులకు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

# చరిత్రలో కేసీఆర్ సంతకం చెరిపేస్తే చెరిగిపోదు

- చరిత్రలో కేసీఆర్ సంతకం చెరిపేస్తే చెరిగిపోదు
- 'తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో'నన్న నవంబర్ 29 దీక్ష దివస్
- ఢిల్లీ పీఠాలనే కదిలించిన డిసెంబర్ 9 విజయ్ దివస్
- 2014 జూన్ 2 తెలంగాణ స్వరాష్ట్ర అవతరణతో సరికొత్త చరిత్ర
- కేసీఆర్ దీక్షా దివస్ లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు
- ఆ ప్రకటనే లేకుంటే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమే లేదు
- 4కోట్ల ప్రజల ఆకాంక్ష, ఆశలు ఫలించిన సుదినం
- కేసీఆర్ పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్ర సాధన
- కాంగ్రెస్ దయా దాక్షిణ్యంతో తెలంగాణ రాష్ట్రం రాలేదు
- ఆది నుంచి తెలంగాణ విలన్ కాంగ్రెసే
- కాంగ్రెస్ మోసం వల్లే యువకుల బలిదానాలు
- తెలంగాణ రాష్ట్రం విఫల ప్రయోగంగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు
- మోడీ, చంద్రబాబులు ఆదేశిస్తారు, రేవంత్ రెడ్డి పాటిస్తారు
- జెండాలు వేరైనా ఈ ముగ్గురి ఎజెండా తెలంగాణ రాష్ట్ర నాశనమే
- ఈ దుష్టత్రయం కుట్రలో భాగమే అభివృద్ధి సంక్షేమానికి సమాధి, అవినీతి అరాచకాలకు పునాది
- తెలంగాణ రైజింగ్ కాదు, రాష్ట్ర సంపద క్లోజింగ్, స్వరాష్ట్ర అస్తిత్వం లూజింగ్
- భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో రేవంత్ హంగామా మోడీ చంద్రబాబు ఆడిస్తున్న డ్రామా
- కాంగ్రెస్, బీజేపీల చెర నుంచి తెలంగాణను కాపాడుకుంటాం
- నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్, బీజేపీలు చేసింది శూన్యం
- కాంగ్రెస్, బీజేపీలకి దమ్ముంటే అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- బికాంగ్రెస్ నేతలు బ్రోకర్లు, బీజేపీ నాయకులు జోకర్లు
- బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి
- పండుగ వాతా వరణంలో ఘనంగా 'విజయ్ దివస్'





**నిజామాబాద్,డిసెంబర్ 09(పీపుల్స్ డైరీ)** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రలో కేసీఆర్ సంతకం చెరిపేస్తే చెరిగిపోయేది కాదని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూరు మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు 2009లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన డిసెంబర్ 9వ తేదీ విజయ్ దివస్ ను మంగళవారం నిజామాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ 'తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో', నేను చస్తే శవయాత్ర, తెలంగాణ వస్తే జైత్రయాత్ర అన్న నినాదంతో నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని గుర్తు చేశారు. ఆనాటి కేసీఆర్ దీక్షల ఢిల్లీ పీఠాలనే కదిలించి డిసెంబర్ 9న చిదంబరం ప్రకటన చేశారని ఆయన పేర్కొంటూ 2014 జూన్ 2 తెలంగాణ స్వరాష్ట్ర అవతరణ తో సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైందన్నారు. కేసీఆర్ దీక్షా దివస్ లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదని, ఆ ప్రకటనే లేకుంటే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమే లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రతీ ఏటా నవంబర్29వ తేదీన దీక్షాదివస్, డిసెంబర్9వ తేదీన విజయ్ దివస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజు నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష, ఆశలు ఫలించిన సుదినంగా జీవన్ రెడ్డి అభివర్ణించారు.తెలంగాణ ప్రజల్లో ఉన్న పౌరుషాన్ని మండించటంలో కేసీఆర్ అగ్గిమంటై నిలిచారన్నారు తెలంగాణ మహోన్నత సంకల్పాన్ని గాంధేయ మార్గంలో రాజకీయ ప్రక్రియగా మలిచి దాన్ని లక్షలాది ప్రజల సింహగర్జనగా, జనఘోషగా కేసీఆర్ మార్చగలిగారని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ అన్నికోణాల నుంచి ఉద్యమాన్ని రగిలించి ఆమరణ నిరాహారదీక్షకు దిగారన్నారు.2009 నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజులు కేసీఆర్ చేసిన ఆమరణ దీక్ష మొత్తం తెలంగాణ సమాజాన్ని కదిలించిందన్నారు.29న సిద్దిపేటలో ఆమరణ దీక్షను అడ్డుకుని అరెస్టు చేయటంతో తెలంగాణ అట్టుడికిపోయిందని, కేసీఆర్ తన మాటల్ని తూటాలుగా మార్చారని, ప్రజా ఉద్యమాన్ని రాజకీయ ఉద్యమ ప్రక్రియగా మలిచారని ఆయన కొనియాడారు. అమరుల త్యాగాలతో తెలంగాణ తల్లడిల్లుతుంటే కేసీఆర్ తన ఆమరణ నిరాహారదీక్షతో కేంద్రం కళ్లు తెరిపించారన్నారు.2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ప్రక్రియ ప్రారంభం అన్న ప్రకటన తెప్పించగలిగిన ధీశాలి, శక్తిమంతుడు కేసీఆర్ అని ఆయన ఉద్ఘాటించారు.తెలంగాణ ప్రజలంతా ఏదైతే కోరుకున్నారో దాన్ని సాధించిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడిగా కేసీఆర్ చరిత్రలో మిగిలిపోయారన్నారు. ఆది నుంచి తెలంగాణ విలన్ కాంగ్రెసే తెలంగాణను నెహ్రూ తీసుకెళ్లి ఆంధ్రప్రదేశ్ లో కలిపిన నాటినుంచి రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా నేటి వరకు తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీయేనని ఆయన మండిపడ్డారు. డిసెంబర్9ప్రకటన నుంచి వెనకడుగు వేసిన కాంగ్రెస్ మోసం వల్లే దాదాపు వెయ్యి మంది యువకుల బలిదానాలు జరిగి తెలంగాణ గడ్డ నెత్తుటి నేలగా మారిందన్నారు.కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సిద్ధించిందే తప్ప కాంగ్రెస్ దయాదాక్షిణ్యంతో రాష్ట్రం రాలేదన్నారు.తెలంగాణ ద్రోహులు కాంగ్రెస్, బీజేపీలుతెలంగాణ రాష్ట్రం ఏర్పాటు విఫల ప్రయోగంగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు చేస్తున్నాయని జీవన్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం రాకముందు, వచ్చిన తరువాత కూడా కాంగ్రెస్, బీజేపీ లు ముమ్మాటికీ తెలంగాణ ద్రోహులేనని ఆయన మండిపడ్డారు. పదేళ్లుగా విభజన హామీలు అమలు చేయకుండా, నిధులివ్వకుండా కేంద్ర బీజేపీ ప్రభుత్వం హింస పెడుతున్నదన్నారు. పైగా స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీనే పలు సందర్భాలలో తల్లిని చంపి బిడ్డకు పురుడు పోశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుపై అక్కసు వెళ్లగక్కారని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మోడీ, చంద్రబాబు లు ఆదేశిస్తారు, రేవంత్ రెడ్డి పాటిస్తారు అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని,తెలంగాణ పొడ గిట్టని రేవంత్ రెడ్డి సీఎం అయిన రోజు నుంచి మళ్లీ ద్రోహానికి బీజం పడిందని ఆయన అన్నారు.మోడీ, చంద్రబాబు లు ఆదేశిస్తారు, రేవంత్ రెడ్డి పాటిస్తారు అని ఆయన ఎద్దేవా చేశారు. జెండాలు వేరైనా ఈ ముగ్గురి ఎజెండా తెలంగాణ రాష్ట్ర నాశనమేనని ధ్వజమెత్తారు. దుష్టత్రయం కుట్రలో భాగమే తెలంగాణ అభివృద్ధి సంక్షేమానికి సమాధి చేసి అవినీతి అరాచకాల కు పునాది వేశారని జీవన్ రెడ్డి విమర్శించారు.

తెలంగాణ రైజింగ్ కాదు, రాష్ట్ర సంపద క్లోజింగ్, స్వరాష్ట్ర అస్తిత్వం లూజింగ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఊదరగొడుతున్నట్లు అది తెలంగాణ రైజింగ్ కాదు, రాష్ట్ర సంపద క్లోజింగ్, స్వరాష్ట్ర అస్తిత్వం లూజింగ్ అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీ పేరుతో టెంట్లు వేసి నిర్వహిస్తున్నది తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కాదని, తెలంగాణ క్లోజింగ్ కాంగ్రెస్ గోబెల్స్ సమ్మిట్ అని ఆయన ఎద్దేవా చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో రేవంత్ హంగామా మోడీ చంద్రబాబు ఆడిస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు.రాష్ట్రం దివాలా తీసిందని తెలంగాణ రాష్ట్రం పరువు తీసిన సీఎం రేవంత్ రెడ్డి అప్పుల కోసం పోతే తనను బ్యాంకర్లు చెప్పులెత్తుకెళ్ళే దొంగను చూసినట్టు చూస్తున్నారని తెలంగాణ ఇజ్జత్ తీసిండన్నారు.ఇలాంటి స్ట్రెచర్ లేని రేవంత్ ఫ్యూచర్ సిటీ కడతానంటే నమ్మేదేవరు? అని ఆయన ప్రశ్నించారు.ఫ్యూచర్ సిటీ వెనుక మోడీ చంద్రబాబులు ఉన్నారని ఆయన ఆరోపించారు.దేశ రెండో రాజధాని గా హైదరాబాద్ ను అప్పగించి తెలంగాణ గుండెలో గునపం దింపే కుట్రలో భాగమే ఫ్యూచర్ సిటీ అన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. రెండో రాజధాని పేరుతో తెలంగాణ దోపిడీకి బీజేపీ నార్త్ ఇండియా కంపెనీ తెలంగాణను కబళించే కుట్ర చేస్తున్నారని,బ్రిటిషర్స్ ఈస్టిండియా కంపెనీని మించిన దోపిడీ కంపెనీ కాంగ్రెస్ కూడా తెలంగాణ ను దోచుకునే పన్నాగంతో పావులు కదుపుతోందని జీవన్ రెడ్డి అన్నారు.దోపిడీ ఎత్తులతో ఆంధ్రోళ్లు, గుజరాతీ బేరగాళ్ల,బీహారీ నేరగాళ్లతో తెలంగాణను ఆగం చేసే కుతంత్రం సాగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు విఫలప్రయోగమని నమ్మబలికే కుట్రలు ఊపందుకున్నాయన్నారు. మోడీ, చంద్రబాబు, రేవంత్ లను నమ్మితే తెలంగాణకు మళ్ళీ బానిసత్వమేనని ఆయన హెచ్చరించారు.హైదరాబాద్ ను దేశ రెండో రాజధాని చేసే కుట్రలపై తెలంగాణ సమాజం తిరగబడాలని ఆయన పిలుపునిచ్చారు.నవంబర్ 29దీక్షా దివస్, డిసెంబర్ 9 విజయ్ దివస్ స్ఫూర్తితో , కేసీఆర్ రగిలించిన ఉద్యమాగ్నితో కాంగ్రెస్, బీజేపీ, చంద్రబాబు కుట్రల నుంచి తెలంగాణను కాపాడుకునేందుకు మరో పోరుకు సన్నద్ధమవుదామని జీవన్ రెడ్డి అన్నారు. రెండేళ్లుగా అభివృద్ధికి నోచుకోని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల నుంచి నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ళు జిల్లా అభివృద్ధిలో పరుగులు పెట్టిందన్నారు. జిల్లాలోని ప్రతీ నియోజకవర్గంలో దాదాపు రూ. 3 వేల కోట్ల చొప్పున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా అమలు చేశామన్నారు. ప్రభుత్వం మారిన తరువాత జిల్లా ప్రగతికి కాంగ్రెస్, బీజేపీలు చేసింది శూన్యమని ఆయన విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వంటి వారు ఉన్నా అభివృద్ధి పనులు లేవని, జిల్లా అనాథగా మారిందని ఆయన అన్నారు.కాంగ్రెస్, బీజేపీలకి దమ్ముంటే అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని ఆయన సవాల్ విసిరారు.కాంగ్రెస్ నేతలు బ్రోకర్లు, బీజేపీ నాయకులు జోకర్లు అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు పండుగ వాతా వరణంలో ఘనంగా 'విజయ్ దివస్'కేసీఆర్ ఆమరణ దీక్షతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటన చేసిన డిసెంబర్ 9వ తేదీని విజయ్ దివస్ గా పరిగణిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో మంగళవారం'విజయ్ దివస్'నుపండుగ వాతా వరణంలో ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆ తర్వాత 'విజయ్ దివస్' కేక్ కట్ చేసి బెలూన్లు ఎగుర వేశారు. నగరంలోని పలు ఆసుపత్రులలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు.

---


## ఈసీని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

- లోక్‌సభలో రాహుల్ గాంధీ
- ఈసీని బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్న రాహుల్
- ఓట్ల చోరీపై ఆధారాలు ఇచ్చినా ఈసీ స్పందించలేదని ఆరోపణ



**హైదరాబాద్,పీపుల్స్ డైరీ:**దేశంలోని వ్యవస్థలను ఆర్ఎస్ఎస్ కబ్జా చేస్తోందని వ్యాఖ్యఎన్నికల కమిషన్ (ఈసీ)ను అడ్డం పెట్టుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ఈసీ స్వతంత్రతను దెబ్బతీస్తున్నారని, పక్షపాతంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) తప్పు చేసినా శిక్ష పడకుండా చట్టాలను మార్చారని రాహుల్ విమర్శించారు. ఓట్ల దొంగతనంపై తాము ఎన్నో ఆధారాలు సమర్పించినా ఈసీ నుంచి కనీస స్పందన కరువైందని మండిపడ్డారు. బీజేపీకి అనుకూలంగానే ఎన్నికల షెడ్యూళ్లను ప్రకటిస్తున్నారని, పోలింగ్ ముగిసిన 45 రోజుల తర్వాత సీసీటీవీ ఫుటేజీని ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు. హర్యానా ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన ఒక మోడల్‌కు 23 ఓట్లు ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఓటర్ల జాబితాలను ఎలా తారుమారు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

## కోరపల్లిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్ ప్రజల భద్రతే మా లక్ష్యం





**జమ్మికుంట, డిసెంబర్ 9, పీపుల్స్ డైరీ:** రాబోయే ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు హుజురాబాద్ ఏసీపీ మాధవి ఆధ్వర్యంలో మంగళవారం కోరపల్లి గ్రామంలో భారీ పోలీస్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో పోలీసులు ర్యాలీగా సాగి, స్థానికుల్లో నమ్మకం కలిగించేలా భద్రతా సందేశం ఇచ్చారు.ఏసీపీ మాధవి మాట్లాడుతూ:ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఎన్నికలను దిగజార్చే చట్టవిరుద్ధ కార్యకలాపాలు, డబ్బు – మద్యం పంపిణీ, బెదిరింపులు ఏవైనా జరిపితే కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.అలాగే జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ:ప్రజల ఓటు విలువ అమూల్యం. ఎవరూ మోసపోవద్దు. గ్రామ శాంతి భద్రతల కోసం పోలీసులు అప్రమత్తంగా పనిచేస్తారు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామస్థులు భారీగా హాజరై పోలీసులకు అభినందనలు తెలిపారు.

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

- జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా
- జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి



**మేడ్చల్ కీసర డిసెంబర్ 09 (పీపుల్స్ డైరీ)** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. "ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు" లో భాగంగా మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడిఓసి) ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డీఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆలపించిన ప్రభుత్వ ప్రజా పాలన, సంక్షేమం పై పాడిన పాటలు అందరిని ఎంతగానో అలరించాయి.

## బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం

- పార్లమెంటు లో బీసీ బిల్లు వెంటనే ప్రవేశ పెట్టాలి.
- బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్




**పీపుల్స్ డైరీ శంకరపట్నం 9 :**దేశవ్యాప్త కుల గణన, తెలంగాణ 42% రిజర్వేషన్ బిల్లు చట్ట భద్రత కల్పించాలని కోరుతూ బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు. ఈ రోజు రాష్ట్రంలోని వివిధ జిల్లాల కార్యవర్గంతో పాటు రాష్ట్ర కార్యవర్గం, జాతీయ కార్యవర్గం రేపు ఉదయం 9 గంటలకు ఢిల్లీ చేరుకుంటుందని, డిసెంబర్ 10, 11, 12 , 13 తేదీలలో ఢిల్లీ వీధులలో బీసీల నగారా మోగించినట్లు తెలిపారు, ఈ రోజు ఉదయం 6:50 నిమిషాలకు వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి బీసీ ఆజాది ఫెడరేషన్ కార్యవర్గంతో ఢిల్లీ ప్రయాణమయ్యారు. జనాబా దామాషా ప్రకారం బీసీ లకు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో అందవలసిన న్యాయమైన రిజర్వేషన్ వాటా సాధించే వరకు వరకు పార్లమెంట్ సాక్షిగా జంతర్ మంతర్ వద్ద దీక్ష శిబిరం ఏర్పాటు చేస్తామని దేశంలో ఉన్న అన్ని పార్టీల మద్దతు కూడగట్టి కేంద్రం తో పోరాడి రిజర్వేషన్ ఫలాలు బీసీ ప్రజలకు వచ్చేంత వరకు ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామని పార్లమెంట్ సెషన్ నడుస్తున్న సందర్భంగా దేశ అటెన్షన్ బీసీ బిల్లు పై వచ్చేలా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికల భాస్కర్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్, ములుగు జిల్లా అధ్యక్షులు ఉర్లగొండ మురళి, రాష్ట్ర నాయకులు ఒడ్నాల రవీందర్, బొంగోని అభిలాష్, నాయకులు వరాల అనిల్, ఉట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ 'స్వర్గం'

"నేను ఎప్పుడూ స్వర్గం అనేది ఒక గ్రంథాలయంలా ఉంటుందని ఊహిస్తాను" అన్న అర్జెంటీనా రచయిత జార్జ్ లూయి బోర్హెస్ ప్రసిద్ధ వ్యాఖ్యానపు స్ఫూర్తిని స్వీకరిస్తూ, పబ్లిక్ లైబ్రరీలకు శ్రీకారం చుట్టింది 'కోఫోర్జ్' సంస్థ. మూడు దశాబ్దాల క్రితం 'నిట్' పేరుతో ప్రారంభమై, 2020లో 'కోఫోర్జ్'గా రీబ్రాండ్ అయిన ఈ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీ తన 'కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ'లో భాగంగా దేశవ్యాప్తంగా గొలుసుకట్టు గ్రంథాలయాలకు నడుం బిగించింది. 2024 ఫిబ్రవరిలో నోయిడాలో, 2025 జూన్‌లో గురుగ్రామ్‌లో ప్రారంభమైన ఈ గ్రంథాలయపు మూడో శాఖ 15,000 పుస్తకాలతో ఈ అక్టోబర్‌లో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ప్రారంభమైంది. ఉదయం 9 నుంచి రాత్రి 8 దాకా సంవత్సరంలో 365 రోజులూ తెరిచి ఉండటం వీటి ప్రత్యేకత.ఫిక్షన్, హిస్టరీ, సెల్ఫ్ హెల్ప్, రెలిజియన్ అండ్ స్పిరిచ్యువాలిటీ, సైకాలజీ, ఫిలాసఫీ, సైన్స్, పాలిటిక్స్, మేనేజ్‌మెంట్, రిఫరెన్స్ లాంటి విభాగాలతో ప్రధానంగా ఆంగ్ల పుస్తకాలతోపాటు కొద్దిస్థాయిలో హిందీ, తెలుగు విభాగాలను కూడా హైదరాబాద్‌లో ఏర్పాటుచేశారు. ఉర్దూ విభాగానికి కూడా డిమాండ్ వస్తోందని చెబుతున్నారు. కావాల్సిన పుస్తకపు అందుబాటును అక్కడ ఏర్పాటుచేసిన రెండు పెద్ద టచ్ స్క్రీన్స్ మీద వెతుక్కోవచ్చు. 'చిల్డ్రెన్స్ సెక్షన్' విడిగా ఉండటం చిన్నారులను ఉత్సాహపరుస్తుంది. ది ఇల్యూమినేటెడ్ రూమిబీ డేనియల్స్ ఇండియా: వ్యూస్ ఫ్రమ్ ద ఎయిటీన్త్ సెంచరీబీ ఎండేంజర్డ్ లాంగ్వేజెస్ ఇన్ ఇండియాబీ ద లైఫ్ అండ్ వర్క్స్ ఆఫ్ వాన్ గోబీ బిబేక్ దేబ్‌రాయ్ పది వాల్యూముల మహాభారతంబీ హాన్ కాంగ్ 'ద వైట్ బుక్'తో పాటు 'బిగ్ ఐడియాస్ ఎక్స్‌ప్లెయిన్డ్ సిరీస్'లో ద మూవీ, ద హిస్టరీ, ది ఎకనామిక్స్, ది ఆర్ట్ లాంటివెన్నో అందుబాటులో ఉన్నాయి.'యోచన ముఖ్యమైనదే కానీ అసలు ప్రాధాన్యం ఉన్నది ఆచరణకే' అని సంస్థ సీఈఓ సుధీర్ సింగ్ నమ్మకం. అందుకే కాబోలు, మనకు అనుభవంలో ఉండే గ్రంథాలయాల ముతకదనానికి భిన్నంగా కార్పొరేట్స్‌కే సాధ్యమయ్యే ఒక సోఫిస్టికేషన్ ఇక్కడ కనబడుతుంది. చదవడానికి తగినంత నిశ్శబ్దం, తీర్చిదిద్దినట్టున్న ర్యాకులు, పుస్తకాలను గుట్టలుగా పోయకుండా తగినంత డిస్‌ప్లేకు ఇచ్చిన అవకాశం%-% బయట వేగంగా పరుగెడుతూ అద్దాల్లోంచి దూరంగా కనబడుతున్న వాహనాల హడావిడి ప్రపంచానికి భిన్నంగా, రెండు అరచేతుల్లో నెమ్మదిగా విప్పారే అక్షరాలు చూపించే లోకాలను ఇక్కడ అనుభవంలోకి తెచ్చుకోవచ్చు. 'విద్య వలన వినయం పుట్టును, వినయం వలన యోగ్యత కలుగును' అని వేమనబీ 'పదవులు, సంపదలు నశించును గాని జ్ఞానమనే సంపద నశించదు' అంటూ పోతనబీ 'పుస్తకాలు చదివే అలవాటులేనివాడికి అక్షర జ్ఞానం లేనివాడిమీద అదనపు అడ్వాంటేజీ ఏమీ ఉండ'దనే మార్క్ ట్వెయిన్ కవ్వింపు, 'ఒక పాఠకుడు చనిపోయేలోపు వెయ్యి జీవితాలు జీవిస్తాడు, అదే ఎప్పుడూ చదవనివాడు ఒక్క జీవితమే జీవిస్తాడు' అనే ఆర్.ఆర్. మార్టిన్ ఉడికింపు బోర్డులు గ్రంథాలయ సందర్శకులను ఇట్టే పుస్తకం పట్టేలా ప్రేరేపిస్తాయి.కృత్రిమ మేధ సృష్టించిన కవర్ పేజీల వాడకం వల్ల ఈ నవంబర్‌లో రెండు పుస్తకాలు ఒక పోటీకి అనర్హత పొందడం సాహితీ ప్రపంచంలో సంచలనానికి కారణమైంది. 65,000 డాలర్ల నగదు బహుమతితో కూడిన న్యూజిలాండ్ ప్రతిష్ఠాత్మక 'ఆక్‌హామ్ అవార్డ్' కోసం వచ్చిన ఆబ్లిగేట్ కార్నివోర్ (స్టెఫానీ జాన్సన్ కథల సంపుటి), ఏంజిల్ ట్రెయిన్(ఎలిజబెత్ స్మిథర్ నాలుగు గొలుసు నవలికలు) పుస్తకాలకు ఏఐ గీసిన ముఖచిత్రాలను వాడినట్టు గుర్తించడంతో నిర్వాహకులు వాటిని పోటీ నుంచి తప్పించారు. సాహిత్య లోకంలోకి కూడా ఏఐ చొచ్చుకువచ్చి, అంతటా డిజిటల్ జపం జరుగుతున్న కాలంలో, ప్రత్యేకించి ఒక కార్పొరేట్ సంస్థ భౌతిక పుస్తకాలను అందుబాటులోకి తేవడానికి పూనుకోవడం అభినందనీయం. ముమ్ముందు ఢిల్లీ, పుణె, బెంగళూరు నగరాలకూ లైబ్రరీని విస్తరించే యోచన జరుగుతోంది.

# కేసీఆర్ అంటే పోరాటం, త్యాగం, రేవంత్ అంటే వెన్నుపోటు, ద్రోహం





● మాజీ మంత్రి హరీష్ ఘాటు వ్యాఖ్య,

**హైదరాబాద్,పీపుల్స్ డైరీ:** తెలంగాణ ఉద్యమం అంటేనే కేసీఆర్ త్యాగం, ఆయన చేసిన పోరాట ఫలిత మే నేటి తెలంగాణ, నవంబర్ 29 కేసీఆర్ దీక్షా దివస్ లేకపోతే డిసెంబర్ 9 లేదు, డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 లేదని మాజీ మంత్రి, సిద్ది పేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ అంటేనే పోరా టం, త్యాగం అని, రేవంత్ అంటే వెన్నుపోటు, ద్రోహం అంటూ ఘా టు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన విజయ్ దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు తెలంగా ణ తల్లి విగ్రహానికి, అంబేద్కర్ చిత్ర పటానికి,ప్రొఫెసర్ జయశంకర్ విగ్ర హానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు ఆయన మాటల్లోనే..నా శవం మీద తెలంగాణ జెండా క ప్పండని ప్రాణ త్యాగానికి తెగించి పోరాడిన గొప్ప నాయకుడు కేసీఆ ర్, రేవంత్ సమైక్యవాదుల బాటలో నడుస్తూ రేవంత్ రెడ్డి తెలంగాణ అ స్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారు. తెలం గాణ తల్లి విగ్రహాన్ని మార్చే హక్కు రేవంత్ రెడ్డికి లేదు, అది పోరా టం లో పుట్టిన భావోద్వేగం. నాడు ఉద్యమకారులపై తుపాకీ పట్టుకున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డినేడు త ల్లి విగ్రహాన్ని మారుస్తున్నారు.అమెరికాలో మన బిడ్డలను జైల్లో వే సిన ట్రంప్ పేరును హైదరాబాద్ రోడ్డుకు పెడతావా? ఇది భారతీయులను అవమానించడమే. నాడు తెలంగాణ వెనుకబ డ్డది కాదు వెనుక బడేయబడ్డది, నేడు రేవంత్ పాల నలో మళ్లీ వెనుకబాటుకు గురవు తోంది. డిసెంబర్ 9 తెలంగాణ చరి త్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ బ డిన రోజు, నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష ఫలితమే డి సెంబర్ 9 నాటి తెలంగాణ ప్రకటన.నాడు కేసీఆర్ ప్రాణాలకు తెగించి కొట్లాడకపోతే డిసెంబర్ 9 ప్ర కటన వచ్చేది కాదు. నేడు మనం చూస్తున్న జూన్ 2 ఆవిర్భావ దినోత్సవం ఉండేది కాదు. కేసీఆర్ దీక్ష, అమ రుల త్యాగ ఫలితమే ఈనాటి తెలంగాణ రాష్ట్రం. చరిత్ర గురించి మాట్లాడితే కేసీఆర్ అంటే పోరాటం, కేసీఆర్ అంటే త్యాగం. కానీ రే వంత్ రెడ్డి అంటే వెన్నుపోటు, రేవం త్ అంటే ద్రోహం. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామాలు చేయమంటే జిరాక్స్ పేపర్లు ఇచ్చి మో సం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి.ఉద్యమకారుల మీద రైఫిల్ పట్టు కొని బయలుదేరిన రైఫిల్ రెడ్డి ఆ యన. అలాంటి వ్యక్తి నేడు తెలంగా ణ తల్లి విగ్రహాన్ని మారుస్తూ చరిత్ర హీనుడిగా మిగిలిపోతున్నాడు.తెలంగాణ తల్లి అనేది ఉద్యమ భా వోద్వేగాల మధ్య, పోరాట స్ఫూ ర్తి తో పుట్టిన రూపం. ప్రజలు స్వచ్ఛం దంగా ఊరూరా, వాడవాడలా విగ్ర హాలు పెట్టుకొని పూజించుకుంటున్న తల్లిని రేవంత్ రెడ్డి మార్చాలను కోవడం దుర్మార్గం.రేవంత్ సృష్టించినది నకిలీ తల్లి, ఆ తల్లి చేతిలో నుండి మన సంస్కృతి కి ప్రతీక అయిన బతుకమ్మను తీసేసిన దుర్మార్గుడు రేవంత్. జై తెలం గాణ అనని, ఉద్యమంలో జైలుకు వెళ్ళని రేవంత్ రెడ్డికి తెలంగాణ త ల్లి విగ్రహాన్ని మార్చే హక్కు లేదు.ఎన్నికల ముందు తలరాతలు మా రుస్తానని చెప్పి, ఇప్పుడు తెలంగా ణ తల్లి విగ్రహాన్ని మారుస్తున్నాడు.చేసింది శూన్యం.. ఎరువుల కొరత తెచ్చాడు, విత్తనాల ధరలు పెంచాడు, కరెంటు కోతలు తెచ్చాడు, రై తుబంధు ఎగ్గొట్టాడు. రైతు బీమా డబ్బులు కూడా కట్టకుండా రైతులను గోస పెడుతున్నాడు. కాకతీయ తోరణాన్ని, చార్మినార్ ను చిహ్నం నుంచి తొలగిస్తానంటాడు. రవీంద్ర భారతి కంటే రామోజీ ఫిలిం సిటీ గొ ప్పదని మాట్లాడి తెలంగాణ అస్తి త్వాన్ని దెబ్బతీస్తున్నాడు.కాళోజీ, దాశరథి, గద్దర్ లను చిన్న చేసి మాట్లాడుతున్నాడు.అమెరికాలో మన తెలుగు పిల్లలకు బేడీలు వేసి జైల్లో పెట్టిన ట్రంప్ పేరును హైదరాబాద్ రోడ్డుకు పెడతాడట. పన్నులు పెంచి, వీసాలు కఠినం చేసి భారతీ యులను ఇబ్బంది పెడుతున్న ట్రం ప్ పేరు పెట్టడం అంటే భారతీయు లను అవమానించడమే.మన పిల్లల ఉద్యోగాలు ఊడగొడు తున్న వ్యక్తికి నీరాజనాలు పడతా వా రేవంత్ రెడ్డి. డిసెంబర్ 9న తె లంగాణ ఇస్తామని ప్రకటించి, ఆ త ర్వాత వెనక్కి తీసుకున్న సోనియా గాంధీని నాడు బలి దేవత అన్నది రేవంత్ రెడ్డే. ఇప్పుడు ఆ సోనియా గాంధీకి గుడి కడతామంటున్నాడు. నాడు తెలంగాణ వెనక్కి తీసుకున్న ప్పుడు మన యువకులు బలిదానాలు చేసుకున్నారు. సోనియాగాంధీ పేరు మీద ఉత్తరం రాసి ఏఐసీసీ కార్యాలయం ముందు ఆత్మహత్య చే సుకున్నారు యాదిరెడ్డి.యాదిరెడ్డి పార్థివ దేహాన్ని ఏపీ భవన్ కు కూ డా రానివ్వని దుర్మార్గపు పాలన అది.ఎన్ని త్యాగాలు, ఎన్ని పోరాటాలు. కేసీఆర్ గారు అంటేనే త్యాగాలు.బహుశా దేశంలో ఒక కాస్ కోసం ఇన్ని పదవులకు రాజీనామా చేసిన నాయకుడు ఎవరైనా ఉంటే అది కేసీఆర్. పదవులే కాదు ప్రాణ త్యా గానికి కూడా సిద్ధపడ్డ గొప్ప నాయ కుడు కేసీఆర్.నిమ్స్ లో కేసీఆర్ కి సోడియం లెవెల్స్ తగ్గిపోయినా యి. కిడ్నీ ఫెయిల్ అయిపోతాయి మనిషి చనిపోతాడని డాక్టర్లు మా కు చెప్పారు. నేను పోయి కేసీఆర్ కి దీక్ష విరమించుకోవాలని చెప్పే ప్ర యత్నం చేస్తే, నాకే తిరిగి ధైర్యం చె ప్పి తెలంగాణ వచ్చేవరకి నా ప్రా ణం పోదు మనం కొట్లాడుదామని అన్నాడు కేసీఆర్. అయితే జైత్ర యాత్ర లేకపోతే శవయాత్ర అని కేసీఆర్ తేల్చి చెప్పారు.నా శవం మీద తెలంగాణ జెండా కప్పండి అని చెప్పిన గొప్ప నాయ కుడు. ఆయన ఉద్యమంలో ఆమర ణ దీక్ష వల్ల, పోరాటం వల్ల వారి ఆ యుష్షు పది సంవత్సరాలు తగ్గింది.దేవుని దయవల్ల, తెలంగాణ ప్రజల ఆశీస్సుల వల్ల చాలా ఆరోగ్యంగా ఉన్నారు కేసీఆర్ ఇప్పుడు. తెలం గాణ ప్రజల పక్షాన కేసీఆర్ పోరాటం చేస్తారు. కచ్చితంగా కేసీఆర్ ముఖ్య మంత్రి అవుతారు.ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పదాన్నే నిషేధించారు. తెలంగాణ వెనుక బడ్డది కాదు వెనుకబడే యబడ్డది అని జయశంకర్ చెప్పేవారు. కేసీ ఆర్ పోరాటం వల్ల, తెలంగాణ రావ డం వల్లే నేడు 24 గంటల కరెంటు, ఇంటింటికి నీళ్ళు, కోటి ఎకరాల మాగాణి సాధ్యమైంది. తలసరి ఆదాయంలో, వరి ధాన్యం ఉత్ప త్తిలో తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచింది.కానీ నేడు రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణను మళ్లీ వెనుకబడేసే కుట్ర జరుగుతోంది.సమైక్యవాదుల బాట లో నడుస్తూ రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నాడు. ప్రజ ల పక్షాన కేసీఆర్ మళ్ళీ పోరాటం చేస్తారు, కచ్చితంగా మళ్ళీ ముఖ్య మంత్రి అవుతారు. ఈ రాష్ట్రం ఉ న్నంతకాలం కేసీఆర్ పేరు చరిత్రలో లిఖించబడి ఉం టుంది.


# పెట్టుబడులకు ఆవిష్కరణలు తోడైతేనే 3ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధ్యం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీల క వ్యాఖ్య,**

**హైదరాబాద్,పీపుల్స్ డైరీ:**పెట్టుబ డులకు ఆవిష్కరణలు తోడైతేనే త్రి ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యసా ధన సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాబోయే 22 ఏళ్లలో నిర్దేశించు కున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్ర స్తుతం ఉన్న అంచనాల ప్రకారం లె క్కిస్తే 16 రెట్లు ఆర్థిక వృద్ధిని సాధిం చాల్సి ఉందని తెలిపారు. మంగళ వారం గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఏర్పాటుచేసిన క్యాపిటల్ , ప్రోడక్టి విటీ ఫర్ త్రీ ట్రిలియన్ డాలర్ ఎకా నమీ చర్చా గోష్టిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్యఅ తి థిగా హాజరై ప్రసంగించారు.మేము 'తెలంగాణ రైజింగ్ 2047' ను ఆవిష్కరించాము. ఇది కేవలం ఒక పత్రం కాదు.ఇది మన భవి ష్యత్తుకి ఇచ్చిన ప్రతిజ్ఞ అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలి యన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలప డం అనే మహత్తర లక్ష్యాన్ని నిర్ణ యించుకున్నామని తెలిపారు. కానీ పేజీలపై లక్ష్యాలు రాయడం సుల భం. అసలైన ప్రశ్న? నన్ను ఆలోచన లో పడేసే ప్రశ్న? 'ఎలా?' అనేదే అ ని వివరించారు.మనం ఎక్కువగా పనిచేస్తేనే 3 ట్రిలియన్ డాలర్ల ఆ ర్థిక వ్యవస్థను చేరుకోలేం, మరిన్ని రోడ్లు, పెద్ద సంఖ్యలో భవనాలు ని ర్మించడం మాత్రమే సరిపోదు,అవి చేస్తాం, కాని అవి మాత్రమే కాదు. ఈ విప్లవాత్మక వృద్ధిని సాధించాలం టే, మన ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రా థమిక సమీకరణాన్ని మార్చాల్సిం దే అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశా రు.ఆ సమీకరణ చాలా సులభం: మూ లధనం ం ఆవిష్కరణ = ఉత్పాదక త అని ఆవిష్కరణల ప్రాధాన్యత ను జోడించారు.ఉత్పాదకతే తెలం గాణ సాధారణ పౌరుడి వేతనాలు, గౌరవాన్ని శాశ్వతంగా పెంచే ఏకైక మార్గం అని డిప్యూటీ సీఎం వివరిం చారు. ఎన్నేళ్లుగా భారతదేశంలోని ప్రభుత్వాలు తమను 'రెగ్యులేట ర్లు'గా మాత్రమే భావించాయి. అను మతులు, లైసెన్సులు, ఫైళ్లకే ప్రాము ఖ్యత ఇచ్చాయి. 'ఈజ్ ఆఫ్ డూ యింగ్ బిజినెస్'లో ర్యాంకులు పెరిగితే సంతోషపడ్డాం అని తెలిపారు.

**కానీ ప్రపంచం చాలా వేగంగా మారింది.**

డీప్‌టెక్, ఏఐ, క్వాంటమ్ కంప్యూ టింగ్ యుగంలో 'ఈజ్ ఆఫ్ డూ యింగ్ బిజినెస్' అనేది కేవలం కనీ స అర్హత, అది ఒక బేస్‌లైన్ మాత్ర మే అని అన్నారు. ఆసియాలో ఇ న్నోవేషన్ క్యాపిటల్ కావాలంటే, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుండి 'ఈజ్ ఆఫ్ ఇన్నోవేటింగ్' వైపు సాగాలి. ఫైళ్లు క్లియర్ చేయ డమే కాదు%కా% ఎకోసిస్టమ్‌లను క్రియే ట్ చేసే ప్రభుత్వం కావాలి అని తెలి పారు. మన విజన్ డాక్యుమెంట్ (అర్బన్), (పెరి-అ ర్బ న్), (రూరల్) అనే స్పెషియ ల్ స్ట్రాటజీని ప్రతిపాదించిందని వి వరించారు. మన దగ్గర ప్రణాళిక ఉంది. ప్రతిభ ఉంది. కానీ ఇన్నోవేష న్ ఖరీదైనది. ముఖ్యంగా




ఇన్నోవేష న్ అంటే రిస్క్ ఉంటుంది అని తెలి పారు.బ్యాంకులు సేఫ్టీని ఇష్టపడతాయి. కానీ ఇన్నోవేషన్‌కు ఫెయిల్యూర్ అ వసరం అని వివరించారు. ఇంటర్నె ట్ నుండి స్పేస్ ట్రావెల్ వరకుఅత్యంత పెద్ద బ్రేక్‌థ్రూలు దశాబ్దాల పాటు లాభం లేకపోయినా, ఎవరై నా ఒక రిస్క్ తీసుకున్నప్పుడు మా త్రమే సాధ్యమయ్యాయి అని ప్రపం చ చరిత్ర చెబుతుంది అని డిప్యూటీ సీఎం తెలిపారు.అందుకే ఈరో జు మా ప్యానెల్ ఎదుట ఉన్న అస లు ప్రశ్న: ఆ క్యాపిటల్‌ను ఎలా అ న్‌లాక్ చేయాలి?మేము ఒక రాష్ట్రం గా మారడానికి సిద్ధంగా ఉన్నాం. రెగ్యులేటర్‌గా కాకుండా, రిస్క్‌ను పంచుకునే 'క్యాటలిస్ట్'గా మారడా నికి సిద్ధంగా ఉన్నాం అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రజల కోసం రివార్డులు పొందే భాగస్వామిగా మారడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈరోజు నేను మాట్లాడటానికి మా త్రమే రాలేదు.వినడానికి వచ్చా ను, ఇక్కడ పెట్టుబడిదారులు, పా లసీ మేకర్లు, ఎంట్రప్రెన్యూర్లు ఉన్న అద్భుతమైన ప్యానెల్ ఉంది. కాబ ట్టి నేరుగా అసలు విషయానికి వ స్తాను అన్నారు.మూడు ముఖ్య మైన ప్రశ్నలు ఉన్నాయి. "ఉత్పా దకత ఉద్యోగాలు" అనే పర స్పర విరుద్ధ భావన ఉత్పాదకత పెరుగుదల అంటే ఆటోమేషన్ వల్ల ఉద్యోగాలు తగ్గిపోతాయని భయం ఉంది. దీన్ని ఎలా ఎదుర్కొంటాం?ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించడంలో ప్రభుత్వ అసలు పాత్ర ఏమిటి? మేము 'స్లో-మూవింగ్' వ్యవస్థగా విమర్శలు ఎదుర్కొంటున్నాం అ న్నారు. అసలు ప్రభుత్వం దూరంగా ఉండాలా? లేక ఇన్నోవేషన్‌లో భాగ స్వామి కావాలా, AI, Deep Tech అంటే మనం ఎక్కువగా సాఫ్ట్‌వేర్‌ను మాత్రమే ఊహిస్తాం.కానీ మన విజ న్‌లో %=ూ=జు% (రూరల్) జోన్‌కు ము ఖ్య స్థానం ఉంది అన్నారు.డీప్‌టెక్ సైబరాబాద్‌లోనే కాకుండా, వరం గ ల్, నిజామాబాద్ రైతుల ఉత్పాదక త పెంచే 'బోరింగ్ ప్రాబ్లమ్స్'ను కూ డా ఎలా పరిష్కరించేలా చేసుకోవా ఈ రంగాల్లో క్యాపిటల్‌ను ఎలా ఆకర్షించాలి? అన్న అంశాలపై దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం సూచిం చారు.చర్చా గోష్టి లో సెంటర్ ఫర్ ఎన లై టికల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసన్న తంత్రి, యువ పారిశ్రామిక వేత్త పర శురాం, ట్రాన్స్ కో సిఎండి కృష్ణ భా స్కర్ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2047 లో భాగంగా తెలంగాణ ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సదస్సు లో రా ష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మం త్రి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో క్రీడా విధానంలో సంస్కరణలు తీసుకొస్తూ క్రీడా పాలసీని ప్రకటించ డం జరిగిందని తెలిపారు. 2036 ఒ లంపిక్స్ లో అంతర్జాతీయస్థాయి పోటీలో తెలంగాణ క్రీడాకారుల ప్రా తినిధ్యం పెంచే లక్ష్యంగా పాలసీని అమలు చేస్తున్నామని తెలిపారు. క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ పెద్దలతో కమిటీ సభ్యులు గా తెలంగాణ స్పోర్ట్స్ హబ్ ను ఏ ర్పాటు చేశామన్నారు. తెలంగాణ క్రీడా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నిధుల సమీకరణ కోసం స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఫండ్ ను ఏ ర్పాటు చేయడం జరిగిందని తెలి పారు.యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకే షన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీని నూ తనంగా ఏర్పాటు చేశామని మంత్రి తెలియజేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ద్వారా పాఠశాల స్థాయి నుండే క్రీడా వ్యవస్థ బలోపే తానికి కృషి చేస్తున్నామన్నారు. అ దేవిధంగా బాలికలకు, పారా అథ్లె ట్ ల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్లోని క్రీడాకారులు అం తర్జాతీయ స్థాయిలో రాణించేం దు కు లౌబరో యూనివర్సిటీ, కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ వంటి సంస్థలను భాగస్వాములుగా చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.తెలంగాణలోనే 119 నియోజకవ ర్గాల్లో మినీ స్టేడియాలు, గ్రామాల్లో క్రీడా మైదానాల ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. వెయ్యి ఎకరాల్లో శాటిలైట్ స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేసి తద్వారా ఒలంపిక్, అంతర్జాతీ య స్థాయి క్రీడా ఈవెంట్లకు ఆతిథ్య కేంద్రంగా హైదరాబాదును తీర్చిదిద్ద డమే లక్ష్యమన్నారు. స్పోర్ట్స్- టెక్ స్టార్టప్ లు టూరిజం లాంటివి అన్నీ టీ- హబ్, టి.ఎస్- ఐ పాస్ భాగస్వా మ్యంతో ముందుకు సాగుతున్నాయన్నారు. అథ్లెట్ ల సంక్షేమానికి మా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇ స్తుందని తెలిపారు. వారికోసం గ్రే డ డ్ ఇంటెన్సివ్ లు, ఇన్సూరెన్సు, గు రువందనం లాంటి స్కీములు ప్రవే శపెట్టడం జరిగిందని తెలిపారు.క్రీడా వ్యవస్థను బలోపేతం చేయ డం కోసం కోచింగ్ మౌలిక సదుపా యాలు ఇన్నోవేషన్ అథ్లెట్ డెవల ప్మెంట్ రంగాల్లో తోడ్పాటుకు భాగ స్వాములు కావడానికి ఈ వేదిక ద్వారా ఆహ్వానిస్తున్నామన్నారు.ఈ సదస్సులో మైనారిటీ శాఖ మం త్రి, ఇండియన్ క్రికెట్ టీం మాజీ కెప్టెన్ అజారుద్దీన్, తెలంగాణ ఒలం పిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.పీ జితేందర్ రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ ఆ ఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, మాజీ క్రికెటర్లు అనిల్ కుంబ్లె,అంబటి రాయుడు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పుల్లెల గోపీచంద్ పీ.వీ సింధు, జ్వాలా గుత్తా, స్పోర్ట్స్ సీని యర్ జర్నలిస్ట్ బాలా మజుం దార్, స్పోర్ట్స్ హబ్ మెంబర్ వితా దాని తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలు పాల్గొన్నా టీపీసీసీ సభ్యులు మాజి జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్



**పీపుల్స్ డైరీ శంకరపట్నం 09 శంకరపట్నం** మండలకేంద్రంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సానియా గాంధీ జన్మదినం సదర్భంగా మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలు నిర్వహిచారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా టీపీసీసీ సభ్యులు మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అవగాహన సదస్సు




**పీపుల్స్ డైరీ: శంకరపట్నం:09** శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రభాకర్, ఆధ్వర్యంలో "కెరియర్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్" కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి డా. జే. రమేష్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, కంప్యూటర్ సైన్స్) మరియు టీ. అరవింద్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, కామర్స్) హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించడం, సమయ నిర్వహణ మరియు ప్రణాళికాబద్ధమైన అధ్యయన పద్ధతుల ప్రాముఖ్యతను వివరించారు. ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీ, పోటీ పరీక్షలలో ఉన్న అవకాశాలు, లక్ష్యాలను చేరుకోవడానికి సరైన మార్గాలపై విద్యార్థులకు సమగ్ర మార్గనిర్దేశం చేశారు.ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యార్థులకు నిపుణుల మార్గదర్శకత్వం అవసరమని, ముఖ్య అతిథుల ఉపన్యాసాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రాజు, సతీష్ కుమార్, నాగమణి, ఆర్. రజిత, సంధ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
బుధవారం, 10 డిసెంబర్ 2025
సంపుటి : 15, సంచిక : 194





# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**ఆత్మకూర్, డిసెంబర్ 9 ( పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అధికార పార్టీ సర్పంచులను గెలిపించుకుంటేనే అభివృద్ధి జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ గార్డెన్ నందు ఆత్మకూరు, దామెర, నడికుడా మండలాల పరిధిలోని కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూతు అధ్యక్షులతో స్థానిక సంస్థల ఎన్నికలపై పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి కోరారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్లి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు.పాత కొత్త తేడా లేకుండా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ఓటు అడిగే హక్కు ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని,గత రెండు సంవత్సరాలుగా మనం చేసిన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు.ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సదస్సుకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు



**కరీమాబాద్, డిసెంబర్ 9(పీపుల్స్ డైరీ) :** వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు పోగు అశోక్ 14వ జాతీయస్థాయి సదస్సుకు ఎంపికయ్యాడు. ఎన్సీ.ఈ.ఆ.ర్టీ. (నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో విద్యా సదస్సులను నిర్వహిస్తుంది. దానికి దేశం లోని అన్ని రాష్ట్రాల నుండి టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు,అధిక సంఖ్యలో పాల్గొంటారు. జాతీయ స్థాయి సదస్సులో పాల్గొనే విద్యావేత్తల నుండి పరిశోధన పత్రాలు సమర్పించమని సదస్సును నిర్వహించే నిర్వాహకులు కోరగావరంగల్ జిల్లా, వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పోగు అశోక్ సమర్పించిన పరిశోధనా పత్రం జాతీయస్థాయి సదస్సుకు ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణం. ఎన్సీ.ఈ.ఆర్టీ. వారుఇటీవల ఈమెయిల్ లో సమాచారం పంపారని పోగు అశోక్ ఒక ప్రకటనలో పీపుల్స్ డైరీ కి తెలిపాడు."ఎన్ హ్యాన్సింగ్ ట్వంటీ ఫస్ట్ సెంచరీ స్కిల్స్ ఇన్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్" అనే అంశంపై పోగు అశోక్ తన పరిశోధనా పత్రంను సమర్పించినందుకు ఈనెల 22 నుండి 24 వరకు రాజస్థాన్లోని రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ - అజ్మీర్ నందు పాల్గొననున్నాడు. గతంలో ఎన్సీ.ఈ.ఆర్టీ నిర్వహించిన సదస్సులలో వరసగా ఏడుసార్లు పాల్గొనడమే కాకుండా గత ఏడాది జాతీయ స్థాయి సదస్సుకు కూడా ఎంపికై ఆన్లైన్లో తన పరిశోధన పత్రాన్ని సమర్పించాడు. ఈ సందర్భంగా జాతీయస్థాయి సదస్సుకి ఎంపికైన ఉపాధ్యాయుడు అశోకుని ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ గాజర్ల రమేష్, ప్రొఫెసర్లు సురేష్ బాబు, వరంగల్ జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, అక్కడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుజన్ తేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పోగు అశోక్ ఉపాధ్యాయున్ని గణంగా అభినందించారు. పోగు అశోక్ భవిష్యత్తు లో మరెన్నో విజయాలను పొంది ఉపాధ్యాయ వృత్తికి, స్వంత జిల్లా అయిన వరంగల్ కు ఉన్నత శిఖరాల్లో చేర్చాలని తోటి ఉపాధ్యాయులు అకాంక్షించారు.



# దేశ ప్రగతికి అడ్డంకి అవినీతి

**మట్టెవాడ, డిసెంబర్ 09 (పీపుల్స్ డైరీ):** అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "అవినీతి నిర్మూలన యువత పాత్ర"పై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డాక్టర్ భుజేందర్ రెడ్డి వాలంటీర్లనుద్దేశించి మాట్లాడుతూ అవినీతి అనేది చెట్టుకు పట్టిన చీడ, అలాగే సమాజానికి అవినీతి ఈ రెండు ఒకటేనని చీడ చెట్టును నాశనం చేస్తే అవినీతి సమాజాన్ని నాశనం చేస్తుందని కావున అవినీతితో అభివృద్ధి చెందదని ఒకప్పుడు ఉద్యోగులలో అవినీతి ఉండేదని కానీ ఇప్పుడు రాజకీయం న్యాయవ్యవస్థ కూడా అవినీతి అనే ఊబిలో కూరుకుపోయిందని ఇది చాలా బాధాకరమైన విషయమని దీనిపై యువత అవగాహన కలిగి ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయినా కూడా ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశం గానే మిగిలిపోతున్నది దీనికి కారణం అవినీతి ' లంచం ఇవ్వడం, లంచం తీసుకోవడం' రెండు మన భారతీయ శిక్షాస్మృతి చెప్తుందని కావున లంచం ఇవ్వడం కూడా అవినీతికి పాల్పడ్డట్టే అనేది దృష్టిలో ఉంచుకొని అవినీతిపరుల ఆట కట్టించి వారిని అవినీతి నిరోధక శాఖకు అప్పజెప్పినప్పుడే సమాజంలో భయం అన్నది ఏర్పడి అవినీతిరహిత సమాజం ఏర్పడుతుందని తద్వారా మంచి సమాజం అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశం ఏర్పడుతుందని అన్నారు. అనంతరం వాలంటీర్లతో అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీ ప్రసాద్, సిద్ధిక్, గణేష్, దస్తగిరి, సాయి హర్షిత్, నవ్యశ్రీ, మాధురి, మహిన్, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలి

**అకాడమిక్ మానిటరింగ్ అధికారి విజయపాల్ రెడ్డి**

**చిట్యాల, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పింగిలి విజయపాల్ రెడ్డి మంగళవారం అకస్మాత్తుగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ముందుగా ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల తరగతులను పరిశీలించి ప్రస్తుత విద్యా సంవత్సరంలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎల్ఐపి కార్యక్రమం కింద జరిగిన మధ్యంతర పరీక్షల ఫలితాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్ఎస్సి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రత్యేక ప్రణాళికతో చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని విద్య ప్రమాణాలను మెరుగుపరచాలని ఉపాధ్యాయులు సూచించిన విధంగా ప్రతిరోజూ క్రమబద్ధంగా అభ్యసిస్తే తప్పకుండా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న ఉత్తమ విద్యా సదుపాయాలు ప్రతిభావంతు లైన ఉపాధ్యాయుల బోధనను సద్వినియోగం చేసుకుని ప్రత్యేక తరగతులకు నియమితంగా హాజరుకావాలని విద్యార్థులకు సూచనలు అందించారు. తరువాత ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా క్యాలెండర్లో పేర్కొన్న కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయడం ద్వారా ఎస్ఎస్సి ఫలితాల్లో ఖచ్చితంగా మెరుగుదల సాధించవచ్చని పేర్కొన్నారు. తదుపరి జూకల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. వారి పఠనపాటవాలను పరీక్షించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. మిడ్లైన్ టెస్ట్ ఫలితాల ఆధారంగా



ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక బోధనా ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు చూపుతున్న పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకాలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్తూ విద్యార్థుల నమోదును పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్ కృష్ణతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక



**కరీమాబాద్, డిసెంబర్ 9(పీపుల్స్ డైరీ) :** గ్రామపంచాయితీ ఎన్నికల వేళ మంగళవారం కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. వరంగల్ జిల్లా అయిన వోలు మండలం, రాంనగర్ గ్రామం నుండి తాజా మాజీ సర్పంచ్ బోయినపల్లి శ్రీనివాసరావు, యాదవ సంఘం అధ్యక్షులు కాయిత కుమారస్వామి, ఎస్సీ సంఘం నాయకులు ఈద బిక్షపతి, ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులు ఆకులపల్లి ఎలేంద్ర, వారి అనుచరులతో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి ఈద స్వరూపసుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉల్లెంగల అశోక్, వార్డు సభ్యులు భూమిని రాజిరెడ్డి,నాయకులు ఆకులపల్లి సాగర్, కోతి శ్రీనివాస్, జున్ను ఐలయ్య, పెరుమాండ్ల సదానందం, సూరయ్య, ఎండి యాకూబ్, బుర్ర సంపత్, మధుకర్, దాసరి రాజు, ఆకులపల్లి యాకయ్య, కంద్రావుల నరేష్, గాదుదుల అనిల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ఈ ఎన్నికలలో పనిచేసి సర్పంచ్ అభ్యర్థి ఈదస్వరూప సుధాకర్ లను వార్డు సభ్యులను అధికాపార్టీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

# కేసీఆర్ ఆమరణ దీక్షతోనే తెలంగాణ

## కోర్పొరేటర్ మరుపల్ల రవి



**కరీమాబాద్, డిసెంబర్ 9(పీపుల్స్ డైరీ) :** తన ప్రాణంకంటే ప్రజల ప్రాణమే ముఖ్యమని, ప్రాణ త్యాగానికి సిద్దపడి అమర నిరారాదీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాటి ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు,బి,ఆర్, ఎస్, పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆమరణ నిరసన దీక్ష 11 రోజులు చేపట్టడం వలనే ఆనాటి కేంద్ర ప్రభుత్వం తలొగ్గి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రక్రియ మొదలుపెట్టారని అట్టి రోజును ప్రజలు ఏనాడు చరిత్రలో మర్చిపోరని కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. కెసిఆర్ చరిత్ర చరిత్రలో చిరస్థాయిగా ఉంటుందని 40 వ డివిజన్ కార్పొరేటర్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు మరుపల్ల రవి అన్నారు. మంగళవారం కరీమాబాద్ చెట్లోల్ల గడ్డ వద్ద బి, ఆర్,ఎస్. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు విజయ్ దివస్ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ప్రజలకు పండ్లను పంచి పెట్టారు. డిసెంబర్ 9 2009వ సంవత్సరం రోజును ప్రజలు మర్చిపోరని అట్టి రోజుననే కేంద్ర ప్రభుత్వం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాదీక్షకు ప్రజల ఇస్తున్న మద్దతును గ్రహించి తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు చేస్తామని ప్రకటించినరన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో గెలుపొందిన కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యత చేపట్టి ప్రజా సంక్షేమ కోసం కొరకు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తే, నేటికాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి అనేక బూటకపు వాగ్దానాలను కురిపించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానాలను నెరవేర్చడం లేదని కార్పొరేటర్ రవి అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చకుంటే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్తారని రవి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వనం కుమార్, మరుపల్ల గౌతం, పోలేపాక రాజన్ బాబు, కుండే రాజు, టం టం నరసింహ, దాసరి రాజు, బానోత్ వెంకన్న, కళ్యాణ వెంకటేశ్వర్లు, గుల్లపల్లి కర్ణ, ఆవునురి సునీత,వెంగళ రాజనర్సు, చీర రమేష్,అన్న శ్రీనివాస్, ద్రౌపది సురేష్, మరుపల్ల ఈశ్వర్, ప్రసాద్, నామాల రాజు, చింతపట్ల ప్రశాంత్, కుండె సదానందం, కందగట్ల వినయ్, ఆకు తోట రవీందర్, తదితరులు సర్వేశం పాల్గొన్నారు.

# నకిలీ టిక్కెట్లు విక్రయించిన ఇద్దరు ఉద్యోగుల సస్పెండ్

**మట్టెవాడ, డిసెంబర్ 09 (పీపుల్స్ డైరీ):** వరంగల్ నగరంలోని శ్రీ భద్రకాళి దేవాలయంలోని బుకింగ్ కౌంటర్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్.నరేందర్, పి.శరత్ కుమార్ లపై నకిలీ టిక్కెట్లు విక్రయించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి నిర్ధారణ అయినందున వారిని వారి బాధ్యతల నుంచి మంగ ళవారం ఉద్యోగం నుంచి సస్పెండ్ చేసినట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, దేవాలయ ఈఓ రామల సునీత వెల్లడించారు. ఈమేరకు మంగ ళవారం దేవాలయ అర్చకులు, సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల ని, వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని ఆదేశిస్తూ.. పార్కింగ్ స్థలంలో, చెప్పుల స్టాండ్ దగ్గర బోర్డు లు ఏర్పాటు చేసినట్లు ఈఓ తెలిపారు. ఎవరైనా డబ్బులు అడిగితే మా దృష్టికి తీసుకురావాలని, పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు నచ్చితే తోచిన సంభావన మాత్రమే ఇవ్వాలని, ఎవరైనా డిమాండ్ చేసినచో దేవాలయ కార్యాల యంలో ఫిర్యాదు చేస్తే ఆలయ అర్చకులు, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని ఈఓ సునీత వివరించారు.

# బాలుడి అదృశ్యం.. విషాదాంతం!

**భయంతో మృతదేహం దాచిన ట్రాక్టర్ డ్రైవర్!**
**చివరికి విషాదాంతమైన చిన్నారి గల్లంతు**
**రోదనలతో మార్మోగిన ధర్మారావుపేట**
**క్రైమ్ మిస్టరీ ఛేదించిన గణపురం పోలీసులు**



**గణపురం, డిసెంబర్ 09 (పీపుల్స్ డైరీ) :** ఐదేళ్ల బాలుడి అదృశ్యం మిస్టరీగా మారిన ఘటన చివరకు విషాదాం తమైంది. మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన బందెల రాజు రజిత దంపతుల చిన్న కుమారుడు రాకేశ్ (5) ఆదివారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటూ అదృశ్యమయ్యాడు. బాలుడి కోసం గ్రామమంతా వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు గణపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు బాలుడి ఆచూకీ కోసం గాలింపు ప్రారంభించారు. ఈ క్రమంలో అదే గ్రామా నికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గంపల శంకర్‌పై అనుమానం వ్యక్తమైంది. పోలీసులు విచారించగా చివరకు నిజం వెలుగులోకి వచ్చింది. కోత పనుల కోసం బయలు దేరిన శంకర్, రాకేశ్‌తో పాటు మరో బాలుడిని ట్రాక్టర్‌లో ఎక్కిం చుకున్నట్లు విచారణలో వెల్లడయింది. ట్రాక్టర్ కదులుతుండగా రాకేశ్ ప్రమాదవశాత్తు చక్రాల కింద పడి అక్కడి కక్కడే మృతి చెందాడు. భయంతో శంకర్ మృతదేహాన్ని గన్నీ సంచీలో కట్టి, సమీపంలోని ఓసీ-3 గని మట్టి డంపింగ్ యార్డ్‌లో పడేశాడు. తల్లిదండ్రులు, గ్రామస్తులు అతని మాటల్లో గందరగోళం గమనించడంతో పోలీసులను అప్రమత్తం చేశారు. విచారణలో తన నేరాన్ని ఒప్పుకున్న శంకర్ చూపించిన ప్రదేశం లో సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, జేసీబీల సాయంతో తవ్వకాలు జరిపి బాలుడి మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో ధర్మారావుపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




# ఓటు హక్కుపై చైతన్యం కల్పించిన కళాకారులు

**ఓటు హక్కు వినియోగంపై అవగాహన**

**గణపురం, డిసెంబర్ 09 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో 2వ సాధారణ ఎన్నికలు నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు ప్రజల్లో ఓటు హక్కు వినియోగంపై టి.ఎస్.ఎస్. కళాకా రులు కళాజాత కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలలో ప్రతి ఓటరు ఓటు హక్కు విజయోగించుకోవాలని సందేశాన్ని అందించారు. ప్రతి అర్హత ఉన్న పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చాలని, ఎన్నికలను నిర్దిష్ట నియమావళి ప్రకారం శాంతియుతంగా, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఎస్ కళాకారులు మైసా ఎర్రన్న, దుప్పటి రవి, ఎండి ఖలీల్ పాషా, కొండపర్తి స్వప్న, కంచర్ల శ్యామల, గడ్డం రజిత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





**మట్టెవాడ, డిసెంబర్ 09 (పీపుల్స్ డైరీ):** ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు, యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఆటో డ్రైవర్లకు 300 మందికి యూనిఫాములు పంపిణీ చేశారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ కొండా దంపతుల ఆదేశానుసార సోనియా గాంధీ 79వ జన్మదినం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ఆటోడ్రైవర్లకు 300 మందికి యూనిఫాములు ఇవ్వడం జరిగిందని, అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. తెలంగాణ ఇచ్చిన తెలంగాణ దేవత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కొండా దంపతుల నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వాడవాడలా నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ కోసం ఎంతోమంది అమరులు త్యాగం చేస్తున్నారని చలించిన సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారన్నారు. సోనియా గాంధీ చేసిన సేవను ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కొండా దంపతుల అభిమానులు ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలని నవీన్ రాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్లు జారతి రమేష్, కత్తెర శాల వేణుగోపాల్, కార్పోరేటర్లు చింతాకుల అనిల్, వస్కుల బాబు, పోశాల పద్మ, ముష్కమల్ల అరుణ సుధాకర్, పల్లం పద్మా రవి, కాంగ్రెస్ నాయకులు భాషపాక సదానందం, కొత్తపెల్లి శ్రీనివాస్, మహమ్మద్ ఇనాయత్ అక్తర్, మహమ్మద్ వసీం, మహమ్మద్ మోసిన్, సందెల లాజర్, షాబాద్, రణదీప్, పప్పు వేణు, తోగరు క్రాంతి, రవి, కురుమిళ్ళ సంపత్, రేణికుంట్ల జన్ను జీవన్, దూడయ్య ల, బెడద వీరన్న, దాసరి రాజేష్, బొట్ల ప్రసాద్, కరుణాకర్, వివేక్, సతీష్, చిట్టిమల్ల శ్రీనివాస్, ఎర్రం కమల్, విశాల్ బాబు, జి.రాజేష్%ఓ% బస్టాండ్ చిరు వ్యాపారుల సంఘం, ఓరుగల్లు ఆటో యూనియన్, కాకతీయ ఆటో యూనియన్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రావుల విజయ రాంచందర్, గూడ శారద, రమ్య, లావణ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కొండా దంపతుల అభిమానులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో అధికార పార్టీకి పట్టం కడదాం : యార అజయ్ రెడ్డి



**చిట్యాల, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న 3 విడతల స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిట్యాల మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను గురించి వివరించడం జరిగింది. అధికారం వచ్చిన రెండు సంవత్సరాలలో ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని ఇందులో భాగంగా ఆరోగ్య శ్రీ ఉచిత కరెంటు 500కె గ్యాస్ రుణమాఫీ 500 బోనస్ ఇందిరమ్మ ఇండ్లు సన్న బియ్యం కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా ఉచిత కరెంటు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు బీసీ రిజర్వేషన్స్ ఎస్సి వర్గీకరణ మహిళ సంఘాలకు పెట్రోల్ బంకులు మరియు ఆర్టీసీ బస్సులు ఇందిరా మహిళా క్యాంటిన్ లు సోలార్ విద్యుత్ యూనిట్లు హైడ్రా ఈగల్ చెరువులు సుందరికరణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ 30సూపర్ స్పెషలిటీ హాస్పిటల్స్ 65 ఏటీసీ 2 లక్షల కోట్లు విదేశీ పెట్టుబడులు ఉద్యోగ ఉపాధి కల్పన.ఫ్యూచర్ సిటీ సాగు నీరు త్రాగు నీరు మెట్రో ఫేస్ 2 త్రిబుల్ ఆర్ ఫ్లైఓవర్లు అమలులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా పలు పెట్టుబడిదారులను ఆకర్షింపచేసి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం జరిగిందన్నారు. తద్వారా యువతకు ప్రైవేటు కంపెనీల్లో లక్షల్లో ఉపాధి అవకాశాలు వస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుంచి 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మరో 40 వేల ఉద్యోగాలు ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగిందని వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరి కొందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అన్నారు. ఇవన్నీ ప్రజలు గమనించి అధికార పార్టీ తరుపున పోటీ చేస్తున్న సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అజయ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

## అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**గణపురం, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి, బుర్రకాయల గూడెం, మైలారం,గాంధీనగర్,చెల్పూర్ గణపురం గ్రామాలలో పెద్ద ఎత్తున ర్యాలీ తీసి ఆట ఆటలతో ర్యాలీగా వచ్చి కార్నర్ వద్ద సమావేశమై మాట్లాడారు. 16 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఇందిరమ్మ ఇండ్లు, తదితర గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశానన్నారు.ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలు అభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానన్నారు. 36 నెలల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.ఇప్పటివరకు ఏ నాయకుడు చేయలేని అభివృద్ధి పనులు చేసి చూపించానన్నారు. గణపురంకు గాంధీనగర్ నుండి జంగాలపల్లి వరకు 100 ఫీట్ల రోడ్డు, కోటగుళ్ళు, గణపస ముద్రం చెరువు, గాంధీనగర్ గుట్టపై అభివృద్ధి కార్యక్రమాలు



మంజూరు చేశారన్నారు. ఇన్ని అభివృద్ధి పనులు ఏ నాయకుడు చేశాడో చెప్పాలన్నారు.తనను కన్న బిడ్డలా చూసుకుంటున్న ఈ మండలాన్ని 25 సంవత్సరాల ముందుకు అభివృద్ధిలో తీసుకువెళ్తాన న్నారు. తనకు మాట ఇవ్వాలని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు కట్కూరి రాధిక శ్రీనివాస్, కావటి రజిత రవీందర్, కాలియా సాగర్,బొచ్చు స్వామి, సమ్మయ్య,సంపత్ రెడ్డి,అంబాల లక్ష్మి సాంబయ్య లను గెలిపించాలన్నారు.

# కాంగ్రెస్‌లో వంద మంది చేరిక

**చిట్యాల, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన 100 మంది మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాధం కొమురయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నాయకత్వాన్ని బలపరుస్తూ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ మండల కాంగ్రెస్



అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్ సర్పంచ్ అభ్యర్థి అంబాల కిరణ్. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల కేటాయింపులో లోపించిన పారదర్శకత

## పోలింగ్ తర్వాత రోజు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి

## యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు డిమాండ్

**ఏన్కూరు. డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** ఎన్నికల విధుల కేటాయింపులో పారదర్శకత లోపించిందని కొందరికి మూడు విడతలలో డ్యూటీలు మరికొందరికి అసలు డ్యూటీ లే వేయలేదని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.మండల అధ్యక్షులు బి.రాంచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల డ్యూటీల కేటాయింపు ల్లో చిత్రవిచిత్రాలు చోటు చేసుకున్నాయన్నారు. ఇష్టారాజ్యంగా అధికారులు డ్యూటీలు వేశారని, కొందరికి రెండు విడతలు మరి కొందరికి మూడు విడతల డ్యూటీలు వేశారన్నారు. అలాగే మరికొందరికి అసలు డ్యూటీలే కేటాయిం చలేదన్నారు. అసలు డ్యూటీలు కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావటం లేదని వారు వాపోయారు. అధికారులు ఇష్టారీతిన డ్యూటీలు కేటాయించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.మూడు విడతల డ్యూటీలు పడ్డవారికి ఒక విడత డ్యూటీ రద్దుచేసి, అసలు డ్యూటీ పడని వారికి, ఒక విడత డ్యూటీ పడ్డవారికి కేటాయించాలన్నారు. ఎన్నికలు పూర్తిచేసుకుని సుదూర ప్రాంతాల నుండి అర్ధరాత్రి తర్వాత స్వస్థలాలకు చేరుకునే అవకాశం ఉన్నందున పోలింగ్ మరుసటి రోజు ఓ.డి (ఆన్ డ్యూటీ) సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.సింగ్యా, వి.రమేష్, కే.శ్యామల, ఏ. సుస్మిత,మూడ్ పుల్లయ్య, జె.పుల్లయ్య, శ్రీదేవి, శంకర్రావు, రాఘవరావు, యం.నాగేశ్వరరావు, శ్యాంకుమార్, నరసింహారావు,జె.నాగేశ్వరరావు, హరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఓటు వేయండి : మంత్రి సీతక్క



**గోవిందరావుపేట, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి పసర నాగారం మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూక్య సుమలత ఫుట్ బాల్ పై ఓటు వేసి గెలిపించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఓటర్లను అభ్యర్థించారు, మంగళవారం రోజున మంత్రి సీతక్క సుమలత ఎన్నికల ప్రచారం సందర్భంగా మేడారం రోడ్డు, 163 జాతీయ రహదారి పై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ద ప సర గ్రామ కమిటీ అధ్యక్షులుపసర గ్రామ కమిటీ అధ్యక్షులు బద్దంలింగారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు,

# పసరలో ఓరెత్తిన సీపీఎం

**గోవిందరావుపేట, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి పసర గ్రామపంచాయతీ సిపిఎం పార్టీఅభ్యర్థి కత్తెర గుర్తుపై ఓటు వేయాలని ఎర్రజెండాలు చేత భూమి వాడవాడన సోమవారం ఎన్నికల ప్రచారం హోరెత్తించారు, సిపిఎం పార్టీ అభ్యర్థి ఆర్థికంగా లేకపోవడంతో పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగిందని ననలుగురు చర్చించుకుంటున్నారు పలువురు చర్చించుకుంటున్నారు, ఏదేమైనా పసర గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ కాంగ్రెస్ పార్టీకి ఫొటి ఉంటుందని ఓటర్లు చర్చించుకుంటున్నారు,



# పన్ను బకాయి వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాల్సిందే

## కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి పన్ను వసూళ్లపై నగర మేయర్ గుండు సుధారాణి సమీక్ష





**మట్టెవాడ, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** పన్ను బకాయి వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాల్సిందేనని నగర మేయర్ గుండు సుధారాణి రెవిన్యూ అధికారులు సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో పన్ను వసూళ్ల పై రెవేన్యూ ఇన్స్పెక్టర్ లు వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్ల తో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ వార్డు అధికారులు బిల్ కలెక్టర్ ల వారిగా ఇప్పటి వరకు వసూలు చేసిన పన్ను వసూళ్ల పురోగతిని అడిగి తెలుసుకొని మాట్లాడుతూ డిసెంబర్ 31 లోగా సూచించిన పన్ను వసూళ్లను చేరుకోవాలని ఆర్ఐలు ఆర్ఓలు నిరంతరం క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్లను పరిశీలించాలని పన్ను వసూళ్ల కు సమంతరం గా నీటి పన్ను వసూళ్ల చేయాలని బడా బకాయి దారుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చాలా వరకు నగర వాసులు నల్లా పన్నులు చెల్లించడం లేదని ఆస్తి పన్ను లతో పాటు గా నల్లా పన్నులు చెల్లించి కార్పొరేషన్ కు సహకరించాలని ఈ సందర్భం గా మేయర్ నగర ప్రజలను కోరారు. ఈ సమావేశం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ డిప్యూటీ కమిషనర్ లు రవీందర్ ప్రసన్న రాణి ఆర్ఓలు శ్రీనివాస్ షహజాది బేగం ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# "తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్"లో పాల్గొన్న మేయర్....

**మట్టెవాడ, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** సోమవారం నుండి రంగారెడ్డి జిల్లా కందుకూరులోని ఫ్యూచర్ సిటీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్" లో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ( సీతక్క)తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "తెలంగాణ రైసింగ్ సమ్మిట్" ఉద్దేశం సాధారణంగా రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల పెంపు, పాలనలో నూతన



విధానాలు, పట్టణ-గ్రామీణ అభివృద్ధి, ఇన్నోవేషన్, పరిశ్రమలు, స్టార్టప్‌లు వంటి రంగాలలో రాష్ట్ర పురోగతిని ప్రదర్శించడం, పారిశ్రామికీకరణ, సాంకేతికత రంగాల్లో అగ్రస్థానంలో నిలిపే దిశగా ఒక బ్రాండ్ బిల్డింగ్ కార్యక్రమం అని పేర్కొన్నారు.

# హిమాంనగర్ పంచాయతీ ఏకగ్రీవం



**ఏన్కూరు, డిసెంబర్ 6 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండలం హిమాంనగర్ గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మంగళవారం అధికారులు తెలిపారు. ఆ పంచాయతీ నుంచి సర్పంచ్ స్థానానికి 3 నామినేషన్ దాఖలు అయ్యాయి. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు ఇరువురు ఉపసంహరించుకోవడంతో మిగిలిన ఒకే ఒక్క నామినేషన్ లకావత్ సరోజ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికా రులు ధ్రువీకరించారు.. దీంతోపాటు ఆ పంచాయతీలోని వార్డు సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పలు పార్టీల ఎన్నికల ప్రచారం సమాప్తం

**గోవిందరావుపేట, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని రెండు మేజర్ గ్రామ పంచాయతీల వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రచారం ముగిసిపోవడంతో గడపగడపకు తిరిగి ఓటర్లను ఆకట్టుకునేందుకు అనేక రూపాల్లో ప్రయత్నాలు సాగిస్తున్నారు.

# గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా : మారపల్లి కవిత

**చిట్యాల, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా మారేపల్లి కవిత మల్లేష్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నారు. మంగళవారం ఉదయం ప్రతి ఇంటికి తిరుగుతూ కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించాలని సోమనపల్లి గ్రామ అభివృద్ధికి సేవకుడిలా పనిచేస్తానని గ్రామ ప్రజలను ఆమె కోరడం జరిగింది. ప్రచార కార్యక్రమంలో రమణ కుమార్ హరీష్ రాజు అంబాల అశ్వద్ధామ జమున మారపల్లి రాజు అనిల్ రమణ కుమార్ హరీష్ రాజు పాల్గొన్నారు.



# లోకల్ 'దంగల్'...

- వన్ అండ్ ఆర్మీ... గణపురంలో అధికారి పార్టీకి ముచ్చెమటలు...!
- ఒక్కన్ని ఓడించేందుకు పదిమంది కాంగ్రెస్ లీడర్లా..?
- ప్రజానేతను అడ్డుకునేందుకు హస్తం పాట్లు..!
- నిర్బంధించినా.. తాళాలు పగలగొట్టి ఆ ఒక్కడి కోసం వచ్చిన మహిళలు?
- కత్తెర పెట్టేందుకు సిద్ధం..!
- అంతర్గతంగా ఏకమైన గౌడ సంఘం నేతలు..!?
- లోలోనా కాంగ్రెస్‌లోని బీసీ నేతలు కూడా ఒక్కటయ్యారా?
- గణపురం గడ్డపై వేడెక్కిన రాజకీయ వాతావరణం

**పీపుల్స్ డైరీ, పొలిటికల్ బ్యూరో**

స్థానిక సంస్థల ఎన్నికలకు మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగిసింది. లోకల్ దంగల్‌కు మరో 24 గంటలు మాత్రమే సమయం ఉంది. దీంతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అయితే ఈ ఎన్నికలు లోకల్లో ఉండే లీడర్లకు అత్యంత ప్రతిష్టాత్మక కావడంతో ఓవైపు అధికార పార్టీ అండ, మరోవైపు సొంత ప్రజా ఇమేజ్ ఉన్న నేతలు హోరాహోరీగా పోటీ పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే జీఎస్ఆర్‌పై ఆధారపడి ఉండి గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓ వైపు, వారి వెంట పేరు మోసిన నేతలు పది మంది ఉంటే, మరోవైపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాల ప్రజలు బలపర్చిన ప్రజానేత మరోవైపు బరిలో నిలిచారు. అయితే అధికార పార్టీ నుండి ఎమ్మెల్యే ఇమేజ్‌తో పోటీలో నెగ్గితే ఆ సర్పంచ్ కు సుమారు పదిమంది నేతలు సర్పంచి అయ్యే అవకాశం ఉందని స్థానికులు బహిరంగంగా చర్చించుకుంటూ ఉన్నారు. మరోవైపు అధికార పార్టీలో ఉన్నా, స్థానిక ఎమ్మెల్యే బరిలో నిలవద్దని చెప్పినా, ప్రజా అభిప్రాయం మేరకు ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు బలపరిచిన నేతకు ప్రజల, బీసీ కులస్తులు కత్తెర గుర్తుకు సంపూర్ణంగా మద్దతు ఉందనే చర్చలు బలంగా వినవస్తున్నాయి. సొంత నిర్ణయం తీసుకునే వ్యక్తిని సర్పంచిగా ఎన్నుకుందాం అని స్థానిక ప్రజలు ఫిక్స్ అయినట్లు తెలుస్తుంది. ఒక్క ఓటు పదిమంది సర్పంచులు, ఒక్క ఓటు తో ఒకే నేత అనే నినాదం ప్రజల్లో బలంగా చొచ్చుకు పోయింది. ప్రజా ఆదరాభిమానం కలిగిన నేతపై ప్రజలు ముగ్గు చూపుతున్నారనే కక్షతో కొందరు అధికార పార్టీ నేతలు వారిని కట్టడి చేసినందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా మంగళవారం సాయంత్రం ఐదు గంటలతో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో సాయంత్రం ఐదు గంటల వరకే ప్రచారం పరిమితం కాగా అధికార పార్టీ నేతలు డబ్బు ఎర చూపి మహిళలను ఎమ్మెల్యే ప్రచారం కు బరిలో దించారు. కానీ వారి ప్రచారం ముగిసిన తర్వాత ఎవరి ఇల్లకు వారిని పంపాల్సి ఉండగా ఐదు గంటల వరకు వారికి చెల్లించాల్సిన రొక్కం చెల్లించకుండా బుద్ధారంకు చెందిన స్థానిక అధికార పార్టీ ఆధినేత కమర్షియల్ ఫంక్షన్ లో కట్టడి చేసినట్టు కొందరు మహిళలు తెలిపారు. దీంతో తర్వాతి ప్రజానేత ప్రచారానికి ఎవరిని వెళ్లకుండా పక్కా ప్లాన్ చేశారని విమర్శలు వినవస్తున్నాయి. గెలిచే నమ్మకం లేకనే ప్రచారానికి వచ్చిన వారిని కట్టడం చేయడం ఏంటని, దీంతో తమ రోజువారి కూలి కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎఫెక్ట్ ఈ నెల 11న పడే స్థానిక సంస్థల ఓటుపై ఎఫెక్ట్ చూపెడుతుందని వారు బహిరంగంగానే పేర్కొంటున్నారు.


స్వతంత్ర అభ్యర్థి కోసం స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలు





**- తిరిగేది ఓవైపు కమిట్మెంట్ మరోవైపు?**

అధికార పార్టీ నాయకులంతా అధికార పార్టీ బలపరిచిన నేతకు బహిరంగంగా మద్దతు చూపుతున్నట్లు ప్రచారం చేస్తున్నారు. అధికార పార్టీకి తలోగ్గి తిరుగుతున్నారే గానీ, అంతర్గతంగా సపోర్ట్ చేసేది స్వతంత్ర అభ్యర్థి, ప్రజా నేత లావణ్య శివశంకర్ గౌడ్‌కు అనే గుసగుసలు విన్పిస్తున్నాయి. ఇందుకు నిదర్శనం వారి ప్రచారంలో అక్కడక్కడ ప్రచార అభ్యర్థుల సొంత నిర్ణయాలు బయటికి రావడం ఓటర్లను తీవ్ర ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. మంగళవారం ఓచోట ప్రచారం వెళ్ళిన అధికార పార్టీ నేతలు తమ పార్టీ అభ్యర్థి కాదని స్వతంత్రంగా నిలబడ్డ బీసీ నేత కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేయడం వారి మనసులో ఉన్న మాటను బయటకు తెచ్చిందని స్వయంగా చూసిన వారు పేర్కొంటున్నారు. ఇదిచూసిన కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియో ప్రస్తుతం గణపురం మండల కేంద్రంలో వైరల్ గా మారింది. దీంతో అధికార పార్టీ నేతతో సహా వారికి సపోర్ట్ చేసే మరో పది మంది కీలక నేతలు తలలు పట్టుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం.

**బీసీ నేతల లోలోన ఏకమయ్యారా..?**

గణపురం మేజార్ గ్రామ పంచాయితీ లో పొలిటికల్ వార్ మొదలైంది. అయితే పొద్దస్తమానం అధికార పార్టీ నేతలకు తలోగ్గి ప్రచారం చేసిన నేతలు వారి మనస్సాక్షిని మాత్రం ప్రజాసేవకుడికి మద్దతు పలికేలా ప్రాణాళికలు రూపొందించుకున్నట్లు తెలుస్తుంది. కారణం కేవలం మండల కేంద్రం హెడ్ క్వార్టర్ లో రెండు శాతం ఉన్న ఓసి నేతలకు 90 శాతం పైగా ఉన్న బీసీ సపోర్ట్ చేయడం ఏంటని వారిలో వారు మదనపడుతున్నట్లు తెలుస్తుంది. అందుకే ప్రచారం విడిచేసిన ప్రజానీత బీసీ నేత, గౌడ కులస్తుల మెజార్టీ ఉన్న, తమకు ఎల్లవేళలా వెన్నంటి ఉండే నేత, తమ ఇంటి బీసీ ఆడ బిడ్డ మోటపోతుల లావణ్య శంకర్ గౌడ్ కి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని అంతర్గతంగా చర్చించుకున్నట్లు సమాచారం.

**- ఎమ్మెల్యే అభివృద్ధి ఆగేనా..?**

గత కొద్ది సంవత్సరాలుగా ఎన్నికైన ఎమ్మెల్యేలు గణపురం అభివృద్ధిపై సవతి పల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారిన ప్రజలు ఆగ్రహంగా ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ఏర్పడ్డాక సిరికొండ, అనంతరం గండ్ర రమణారెడ్డి అభివృద్ధిలో వివక్ష చూపారనే అనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో విసిగి వేసారిన మండల ప్రజలు తమ మండల అభివృద్ధి కొరకై ప్రజానేత, ప్రజా బాంధవుడు, పిలిస్తే పలికే నాయకుడు గండ్ర సత్తన్నకు అసెంబ్లీ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటించి ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపారు. దీంతో సొంత మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే కమిట్మెంట్తో పని చేస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా సర్పంచ్ లేకున్నా కోట్ల నిధులు తీసుకువచ్చి గణపురం అభివృద్ధికి పాటుపడుతున్నారు. అయినా చోటా, మోటా లీడర్లు తాము గెలవకుంటే అభివృద్ధి కుంటుపడుతుందని ఓటర్లను ప్రలోభ పెట్టడం ఓటర్లని మనోస్థైరాన్ని దెబ్బతీస్తుంది.

**గణపురంపై హీటెక్కిన పొలిటికల్...!**

ఎమ్మెల్యే సొంత మండల కేంద్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అధికార పార్టీ నేత బలగం ఓవైపు ఉంటే ప్రజా సేవ చేసిన నాయకుడు మరోవైపు బరిలో ఉన్నారు. అయితే గురువారంతో ఈ పొలిటికల్ వార్ కు తెరపడనుండటంతో ఇటు అధికార పార్టీ నేతలు,అటు అధికార పార్టీ రెబల్ అభ్యర్థి లావణ్య శివ శంకర్ గౌడ్ బరిలో ఉండటంతో పొలిటికల్ హీటెక్కింది. మరికొద్ది గంటల్లో ప్రజా నాయకుడు ఎవరో తేలనుంది.

**గౌడ కులస్తులు మద్దతు ఎటువైపు...?**

కాకతీయ కాలం నుండి గణపురం పాలన అధిష్టించడంలో కీలకపాత్ర వహించిన గౌడ కులస్తులు గణపురం పట్టణలో మెజార్టీ శాతం ఉన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న వారసులు మెజార్టీ శాతం గా ఉన్న గౌడ కులస్తులు తమ కుల బందావుడిని అధికార పార్టీ కాదనడంపై గుర్రుగా ఉన్నట్లు సమాచారం. మెజార్టీ ఉన్న తన కులానికి కాదని అగ్రవర్ణాల ప్రజలకు పెద్దపీటవేయడంతో మంచి వ్యక్తి ఎమ్మెల్యే మాటను కాదని కేవలం సపోర్ట్ చేస్తున్నట్లు నటిస్తున్నారూ కానీ, తమ ఇంటి బీసీ ఆడ బిడ్డకే పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తుంది. అయితే గౌడ కులస్తులు మెజార్టీగా సపోర్ట్ చేసిన వారే ఇప్పటివరకు గెలుపు బాటలో పయనించారానేది పాత రికార్డు చెబుతుంది. నిన్నటి వరకు పార్టీలో తిరిగిన గౌడ నేతలు బ్యాలెట్ టైం వరకు తమ ఆడ బిడ్డను ఆదరించాలని అంతర్గతంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా పోలింగ్ తో ఈ విషయాలన్నీ తేటతెల్లం కానున్నాయి. ఎవరు ఏ వైపు ఉన్నారో బహిర్గతం కానుంది.

**మీటింగ్కు తీసుకెళ్లి నిర్బంధించడం ఏంటి..?**
**అధికార పార్టీకి అంత భయం ఎందుకు..?**

స్థానిక ఎమ్మెల్యే ఓవైపు ఉంటే రెబల్ అభ్యర్థి ప్రజా నాయకుడు మరోవైపు ఉన్నాడు. కానీ స్థానిక లీడర్లు పక్కా స్కెచ్ ప్రకారం ఎమ్మెల్యే కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. నిబంధన ప్రకారం 10 నుండి 12 లోపల ముగించాల్సిన మీటింగ్ పథకం ప్రకారం మధ్యాహ్నం తర్వాత ఆరంభించి నాలుగు గంటల లోగా ముగించేలా ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఎమ్మెల్యే పై గౌరవంతో మహిళలంతా బహిరంగ సభకు తరలి వెళ్లారు. మీటింగ్కు మహిళా సంఘాల మహిళలను పిలిపించి వారందరికీ ఫుడ్ ఏర్పాటు చేసి ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్బంధించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తీరా రెబల్ అభ్యర్థి ప్రచారం నాలుగు గంటలకు పర్మిషన్ ఉన్న ఆ మహిళలను కార్నర్ మీటింగ్ కు రాకుండా అడ్డుకున్నట్లు అవగతమవుతోంది. దీంతో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహాలు వ్యక్తం అవుతున్నాయి. మీటింగ్ కు వెళ్ళిన వారిని బయటికి రాకుండా ఆ ఫంక్షన్ హాల్‌లో నిర్బంధించడంతో ఆగ్రహించిన మహిళలు తాళాలు బద్దలు కొట్టి ప్రజనేత కోసం బయటికి వచ్చారు. దీంతో అధికారి పార్టీ నేతల్లో గుబులు పుట్టింది. దీనితో స్థానిక ప్రజల్లో వ్యతిరేకత నెలకొంది. ఇది పోల్ మేనేజ్మెంట్‌పై తీవ్ర ప్రభావాలు చూపనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మల్లికాంబ మనోవికాస కేంద్రానికి బియ్యం డొనేట్

- ప్రతినెల క్వింటాల్ బియ్యం అందజేసేందుకు ఆ అధికారుల నిర్ణయం
- నూతన సంవత్సరం నుంచి అమలుకు యోచన
- మంగళవారం రెండున్నర క్వింటాళ్లు అందజేత
- కృతజ్ఞతలు తెలిపిన మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు



హనుమకొండ, డిసెంబర్ 9 : కొత్త సంవత్సరం నుంచి ఏదైనా మంచి కార్యక్రమానికి పూనుకోవాలనే లక్ష్యంతో పలువురు అధికారులంతా కలిసి ప్రతినెల క్వింటాల్ బియ్యాన్ని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి డొనేట్ చేయాలనే నిర్ణయం సంతోషంగా ఉందని మల్లికాంబ మనో వికాస కేంద్ర నిర్వాహకురాలు రామలీల ఆనందం వ్యక్తం చేశారు. ఒక మంచి ఆలోచన... జీవితాన్ని మార్చింది అన్నట్లు అంబేద్కర్ వర్ధంతి రోజున సేవా కార్యక్రమం నిర్వహణలో భాగంగా జిల్లా వ్యవసాయవశాఖ అధికారి అనురాధ, జిల్లా కో ఆపరేటివ్ అధికారి నీరజ, జిల్లా సివిల్ సప్లై అధికారి కిష్టయ్య, అదనపు పౌర సంబంధాల అధికారి ప్రేమలత, మండల వ్యవసాయ శాఖ అధికారి యాకయ్య, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ అధికారి పవిత్ర, గణేష్ రైస్ మిల్లర్ వడ్నాల నరేందర్ ఈ కార్యక్రమానికి నిర్ణయానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మంగళవారం మల్లికాంబ మనోవికాస కేంద్రానికి రెండున్నర క్వింటాల్ రైస్‌ను డొనేట్ చేశారు. ఈసందర్భంగా అనురాధ మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడు అని, బడుగు బలహీనవర్గాలను అందరికీ సమానంగా తీసుకురావడానికి చేసే ప్రయత్నం రాజ్యాంగం అన్నారు. ఈ రాజ్యాంగ ఫలాలు మనం అందరం అనుభవిస్తున్నాం.. అని ఆమె అన్నారు.

మల్లికాంబ మనో వికాస కేంద్ర నిర్వాహకురాలు రామలీల మాట్లాడుతూ మా కేంద్రానికి బియ్యం అందజేయాలని వారు ఎంచుకున్న మార్గం గొప్పదని ఆనందం వ్యక్తంచేశారు. బియ్యం అందజేసిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి ముందుండి నడిపించిన అనురాధ, కిష్టయ్య, ప్రేమలత, పవిత్రలకు పేరు పేరున అభినందనలు తెలిపారు.

# తెలంగాణ క్యాడర్‌కు ఐఏఎస్ సాయి శివాని ఎంపిక

## అభినందించిన పెరిక కుల రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు గటిక విజయ్ కుమార్, అల్లం రాజేశ్ వర్మ

పీపుల్స్‌డైరీ-వరంగల్ : 2024 సివిల్స్ ఫలితాల్లో 11 వ ర్యాంకు సాధించిన వరంగల్ శివనగర్‌కు చెందిన ఇట్టబోయిన సాయి శివాని తెలంగాణ క్యాడర్ కు ఎంపికయ్యారు. ప్రస్తుతం సాయి శివానీ శిక్షణలో ఉన్నారు. సాయి శివాని తెలంగాణ క్యాడర్ కు ఎంపిక కావడంతోపాటు తన పుట్టినరోజును పురస్కరిం చుకుని శివనగర్ లోని సాయి శివాని తల్లిదండ్రులు ఇట్టబోయిన రాజు , రజిత దంపతులను తెలంగాణ పెరిక కుల సంఘం (766/2014) వరంగల్ జిల్లా అధ్యక్షుడు అల్లం రాజేశ్ వర్మ ఘనంగా మంగళవారం సన్మానించారు. పెరిక కుల రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ ఫోన్ ద్వారా అభినందనలు తెలిపారు. సాయి శివాని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అల్లం రాజేశ్ వర్మ మాట్లాడుతూ ఓరుగల్లు కీర్తిని, పెరిక కుల ఖ్యాతిని దేశవ్యాప్తంగా పెంపొందించిన సాయి శివాని తెలంగాణ క్యాడర్ కు ఎంపిక కావడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం నాయకులు బెడద వీరన్న, అంకతి వివేక్ సాగర్, అంకతి అభిలాష్, ఏసిరెడ్డి ప్రభాకర్, సుంచు వీరేశం, ఇట్టబోయిన రంజిత్ కుమార్, బొడకుంట్ల శివశంకర్, గాడిదుల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో పర్యాటక రంగానికి బంగారు బాట..

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 పర్యాటక రంగానికి బంగారు బాటలు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో.. ఈ రంగంలో ఏకంగా రూ. 7,045 కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించిన కీలక ఒప్పందాలు కుదిరాయి. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40,000 కొత్త ఉద్యోగాలు.. 10,000 ప్రత్యక్ష ఉద్యోగాలు, 30,000 పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఈ పెట్టుబడులు బలాన్ని చేకూర్చనున్నాయి. ఈ పెట్టుబడులు ఆతిథ్యం, వినోదం, ఆరోగ్యం, సాంస్కృతిక మౌలిక వసతులు, సాహస పర్యాటకం వంటి అనేక విభాగాల్లో కేంద్రీకృతమయ్యాయి. ఫుడ్‌లింక్ ఎఫ్ అండ్ బి హోల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో సమగ్ర అంతర్జాతీయ కన్వెన్షన్, ట్రేడ్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్ కోసం రూ. 3,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. అలాగే.. కేఈఐ గ్రూప్ గాంధీపేట సమీపంలో రూ. 200 కోట్లతో గ్లాస్‌హౌస్-గ్రీన్‌హౌస్ కన్వెన్షన్ కేంద్రాన్ని అభివృద్ధి చేయనుంది.

టర్కీకి చెందిన పొలిన్ గ్రూప్, మల్టీవర్స్ హోటల్స్ కలిసి హైదరాబాద్‌లో రూ. 300 కోట్లతో ప్రపంచ స్థాయి ఆక్వా మెరైన్ పార్క్ , ఆక్వా టన్నెల్‌ను నిర్మించనున్నాయి. స్పెయిన్‌కు చెందిన ఫ్లూయిడ్రా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ. 300 కోట్లతో కృత్రిమ బీచ్, లగూన్ అండ్ రిసార్ట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయనుంది. డ్రీమ్‌వ్యాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ భారత్ ఫ్యూచర్ సిటీలో రూ. 1,000 కోట్లతో ప్రపంచ స్థాయి గోల్ఫ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుండగా.. సారస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ అదే ప్రాంతంలో రూ. 1,000 కోట్లతో అంతర్జాతీయ సాంస్కృతిక కేంద్రాన్ని స్థాపించనుంది. మాల్దీవులకు చెందిన అట్మాస్పియర్ కోర్ హోటల్స్ రూ. 800 కోట్లతో హైదరాబాద్‌లో విలాసవంతమైన అంతర్జాతీయ వెల్‌నెస్ రిట్రీట్‌ను ఏర్పాటు చేయనుంది. పెట్టుబడులతో పాటు, పర్యాటక రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడానికి పలు వ్యూహాత్మక ఒప్పందాలు కూడా కుదిరాయి. టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ (లండన్).. పర్యాటక రంగాన్ని వేగవంతం చేయడానికి, ప్రపంచ స్థాయిలో తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేయడానికి వ్యూహాత్మక సలహా సహకారాన్ని అందించనుంది.

ఐఐఎఫ్ఏ ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా సుమారు రూ. 550-600 కోట్ల ఆర్థిక ప్రభావం పడుతుందని అంచనా. ఆస్ట్రేలియాకు చెందిన సలామ్ నమస్తే దోస హట్ సంస్థ కార్వాన్ పార్కులను అభివృద్ధి చేయడం ద్వారా సాహస, ఎకో-పర్యాటకాన్ని ప్రోత్సహించనుంది. ఆసియాన్ (%ూాజూాచీ%) రాయబారులతో, పర్యాటక మంత్రిత్వ శాఖలతో సాంస్కృతిక సహకారం ద్వారా తెలంగాణ బౌద్ధ సర్క్యూట్‌లను ఆసియాన్ దేశాలలో ప్రచారం చేయనున్నారు.

# దమ్మపేటలో దారా రోహిణి గెలుపునకు కదలిరండి

**కట్నం స్వామి దొర పిలుపుమేరకు కదిలిన తెలుగుదేశం కార్యకర్తలు**

దమ్మపేట, డిసెంబర్ 09 (పీపుల్స్ డైరీ) : స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థి దారా రోహిణి విజయం కోసం పార్టీలకతీతంగా కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కట్రం స్వామి దొర పిలుపునిచ్చారు. దమ్మపేట సర్పంచ్ అభ్యర్థి దారా రోహిణి తో పాటు 14 వార్డుల అభ్యర్థులను సైతం భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం నాడు దమ్మపేటలో దివంగత నాయకులు నాయుడు చెన్నారావు నివాసంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా కట్రం స్వామి దొర మాట్లాడుతూ, టీడీపీ, సీపీఐ (ఎం), బీఆర్ఎస్‌లు బలపరిచిన దారా రోహిణి అభ్యర్థిత్వానికి టీడీపీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

"టీడీపీ, సీపీఐ (ఎం), బీఆర్ఎస్‌లు ఉమ్మడిగా బలపరిచిన మన అభ్యర్థి దారా రోహిణి గారికి 'ఉంగరం' గుర్తుపై ఓటు వేయాలి. ఆమెను అత్యధిక మెజారిటీతో గెలిపించడం మనందరి సామూహిక బాధ్యత అని. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఈ విజయం కోసం అంకితభావంతో పనిచేయాలని. దమ్మపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ రోహిణి గారితో పాటు 14 వార్డుల అభ్యర్థులను కూడా గెలిపించి, ఈ గ్రామాన్ని ఆదర్శంగా నిలబెట్టాలి అని స్వామి దొర స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ వలీపాషా, నాయకులు నాయుడు వీరస్వామి, నాయుడు బాబురావు, నార్లపాటి శ్రీను, పొదిలి కృష్ణ, డొక్కా ప్రకాశ్, వల్లూరి వెంకటేష్, ఉయ్యాల లక్ష్మీ నారాయణ, సున్నం శ్రీను, భవాని కృష్ణ, రజినీ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఓటరును కలిసి, ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు.



# ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలి**

**ప్రతి పోలింగ్ కేంద్రానికి సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వో లు బాధ్యత వహించాలి**

**చింతకాని, బోనకల్ మండలాల ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్**



**ఖమ్మం, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డిసెంబర్ 11న మొదటి విడతలో నిర్వహించే గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా చింతకాని, బోనకల్ మండలాలలో జిల్లా కలెక్టర్ మంగళవారం పర్యటించి, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేశారు. చింతకాని లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలను, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, బ్యాలెట్ బాక్స్, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, పోలింగ్ రోజున ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునే విధంగా వాహనాల ఏర్పాటుకు రూట్ ఆఫీసర్లు భాద్యత వహించాలని తెలియజేస్తూ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం నాగులవంచ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సర్పంచ్, వార్డు మెంబర్ ల పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఓటర్లకు కల్పించే మౌళిక సదుపాయాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్,సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం, తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన సదుపాయాలు భోజనం, పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందు రోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా రూట్ ఆఫీసర్లు చూడాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని, ప్రతి ఓటు చాలా కీలకమైన అంశంగా గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటర్నింగ్ అధికారులు నవీన్ బాబు, కె.విజయభాస్కర రెడ్డి, చింతకాని తహశీల్దార్, బోనకల్ తహశీల్దార్ పద్మ తదితరులున్నారు.



## పీహెచ్‌సి ఆకస్మిక తనిఖీ

**ఏన్కూరు, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం కల్లూరు డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం ప్రదీప్ బాబు మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు అందే వైద్య సేవల పురోగతిపై సమీక్షించినారు. అదేవిధంగా ఫార్మసీ రికార్డులను , ఐ ఎల్ ఆర్ లోని వ్యాక్సిన్ లను పరిశీలించి సూచనలు చేశారు. పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలందించాలని కోరారు. రోగులకు సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భూక్య రాములు, హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ ,హెచ్ వి రాణి ,హెల్త్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి : ఏసీపీ



**ఖమ్మం, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** శాంతియుతమైన ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ దెందుకూరు, మధిర రూరల్‌లో ఎన్నికల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దెందుకూరులోని పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేసి భద్రత, ప్రాథమిక సౌకర్యాలను పరిశీంచారు. మధిర టౌన్‌లోని టీవీఎం స్కూల్‌లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి తనిఖీ చేశారు. ముందస్తుజాగ్రత్త చర్యలు, అగ్నిమాపక భద్రతా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సిరిపురంగ్రామాన్ని సందర్శించి, మెరుగైన పెట్రోలింగ్ పర్యవేక్షణ ఉండాలన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కలెక్టర్





**ఖమ్మం, డిసెంబర్ 09 (పీపుల్స్ డైరీ) :** కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాసరావు, వివిధ శాఖల సిబ్బంది తదితరులున్నారు.

# పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

**జిల్లా కలెక్టర్‌తో కలిసి 3వ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు**



**ఖమ్మం, డిసెంబర్ 09 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో జరిగే మొదటి దశ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఆన్లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ... జిల్లాలో మొదటి దశ పంచాయతీ ఎన్నికలు నిర్వహించు 192 గ్రామ పంచాయతీలకు, 1740 వార్డులకు 1582 బృందాలను ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేందుకు 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచడం జరిగిందని తెలిపారు. 1899 పోలింగ్ అధికారులు, 2321 ఓపిఓ లను ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా మండలాల వారీగా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రం వద్ద ఒక రోజు ముందు నైట్ స్టే చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, సిపిఓ ఏ. శ్రీనివాస్, డివైఎస్ఓ టి. సునీల్ రెడ్డి, ఈ.డి.ఎం. దుర్గాప్రసాద్, అధికారులు, తదితరులున్నారు.

# ప్రతి అభ్యర్థి బాధ్యతగా వ్యవహరించాలి : సీపీ



**ఖమ్మం, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ప్రతి అభ్యర్థి బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో రూరల్ మండలం ఎన్నికలలో సర్పంచ్‌గా నామినేషన్ వేసిన అభ్యర్థులకు అవగాహన కార్యక్రమాన్ని రామ్ లీలా ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభా లకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించ కపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహక రించాలని అన్నారు. కార్యక్రమంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ ఎం.అపూర్వ, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏసీపీ తిరుపతి రెడ్డి, ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, తాసిల్దార్ రామ్ ప్రసాద్, ఎంపిడివో రవి కుమార్, శ్రీనివాస్ రావు, సిఐ రాజు, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం : దయాకర్‌రెడ్డి



**ఖమ్మం, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందని, గ్రామాలను ప్రగతిపథంలో నడిపించే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలోని వెదుళ్లచెర్వు, బాలాజీనగర్ తండా పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... వెదుళ్లచెర్వులో సీపీఐ(ఎంఎల్) మద్దతుతో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సాలె ఈరమ్మను, బాలాజీ నగర్ తండాలో కాంగ్రెస్ అభ్యర్థి రమావత్ రమణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందని ఆయన తెలిపారు. పేదలకు ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలను కాంగ్రెస్ ఇప్పటికే అమలు చేసి చూపించిందని దయాకర్‌రెడ్డి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందన్నారు. ఈ సంక్షేమ పథకాలు కేవలం మాటలు కావు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న హామీలు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, జడల నగేష్ గౌడ్, మహేష్ తదితరులున్నారు.

## 54 మంది సర్పంచ్ అభ్యర్థుల పోటీ

**ఏన్కూరు, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** చివరి విడత ఈనెల 17న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంగళవారం ఉపసంహరణ అనంతరం మండలంలో 54 మంది సర్పంచ్ 125 మంది వార్డు సభ్యులు పోటీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.. మండలం మొత్తం 25 గ్రామపంచాయతీలు ఉండగా 21 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిలో గంగుల నాచారం, హిమామ్ నగర్, జన్నారం ఎస్టీ కాలనీ గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి.




## నవీన్ యాదవ్‌కి రాయల అభినందనలు



**ఖమ్మం, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్‌ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి, అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రచారం నడుస్తున్న రోజులలో తమకు అందించిన అమూల్యమైన సహకారం, మార్గదర్శకత్వానికి రాయల నాగేశ్వరరావు కి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలకు భారీ భద్రత ఏర్పాట్లు

**క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సాయుధ పోలీసు బలగాలు : సీపీ**

**953 కేసుల్లో 6403 మందిని తహసిల్దార్ ఎదుట బైండోవర్**

**16 సరిహద్దు చెక్ పోస్టుల ద్వారా విస్తృత తనిఖీలు**

**ఎన్నికలలో 5 ఎఫ్ఎస్టీ, 15 ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిఘా..**

**బెల్ట్ షాప్‌లో విక్రయిస్తున్న 12 వందల లీటర్ల మద్యం సీజ్**



**ఖమ్మం, డిసెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో రెండు వేల మందితో భారీగా పోలీసు భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎన్నికలలో పోలీసుల విధివిధానాలపై దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ఓటరు పోలింగ్ కు కదిలేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇప్పటికే మండలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సాయుధ పోలీసు బలగాలను మోహరించినట్లు తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలు, 5 ఎఫ్ఎస్టీ బృందాలు, 15 ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిఘా కొనసాగుతోందని, డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేలా తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే 953 బైండోవర్ కేసుల్లో 6403 మందిని తాహసిల్దార్ ఎదుట హాజరు పరిచామని పేర్కొన్నారు. జిల్లాలో జరిగే మూడు విడతల పోలింగ్ లో 184 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, వాటిల్లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ నుంచే పోలీసుల నిఘా పెంచామని, గ్రామంలో ప్రతి కదలికపై ఏసీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. పోలింగ్ రోజున ప్రత్యేక బలగాలతో బందోబస్తు నిర్వహిస్తామని, జిల్లా కేంద్రంల" స్పెషల్ బ్రాంచి, ఇతర సిబ్బందితో 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిదంగా జిల్లా వ్యాప్తంగా 16 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక పోలీసు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి తనిఖీ కేంద్రం వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం ఉంటుందన్నారు. గ్రామాల్లో అనధికారిక మద్యం నిల్వలు ఏర్పాటు చేసుకున్న మద్యం గొలుసు దుకాణాలపై దాడులు చేసి 12 లక్షల విలువ చేసే 1200 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో తుపాకులు కలిగిన 86 మంది ఆయుధాలను జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ లో అప్పగించారని తెలిపారు. 207 మంది రౌడీ షీటర్లు 1100 మంది ట్రబుల్ మంగర్స్ పాత నేరస్తులు కదలికలపై నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికలు జరిగే డివిజన్లలో ఇద్దరు ఏసీపీ స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించాని అన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఆయా ఎన్నికలు జరిగే మండలలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమల్లో ఉంటుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం గ్రామాల వారీగా భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

**గ్రామ పంచాయతీ పోలింగ్‌కు పోలీస్ బందోబస్త్**

ప్రసాద్ రావు, రామానుజం, కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, వసుంధర యాదవ్, శ్రీనివాసులు, మహేష్, సాంబరాజు, సత్యనారాయణ, సర్వర్, సుశీల్ సింగ్, నర్సయ్య తో పాటు సిఐలు, ఆర్ఐలు, ఎస్సై లు పోలీస్, హోంగార్డ్ సిబ్బంది మొత్తం 2000 మంది బందోబస్త్ లో పాల్గొన్నారు.


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com